జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php



జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన న్యూస్ ఈజ్ రైట్ దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ.5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373



సంపుటి 16 సంచిక 89 విశాఖపట్నం | మంగళవారం 21 నవంబరు 2023 | 8 పేజీలు | వెల : 5.00






# అవినీతిరహిత రాజ్యం 'ఏటిపిపి'తోనే సాధ్యం

- బీసీలకు రాజ్యాధికారం
- ఎస్సీ, ఎస్టీ లకు ప్రత్యేక నియోజకవర్గం
- ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్
- వాలంటీర్లకు 15 వేల జీతం
- ప్రతి ఒక్కరూ లక్షలాదికార్లు కావడమే లక్ష్యం
- కుటుంబానికి కనీసం 25 లక్షల మేర ప్రయోజనం
- నిరుద్యోగ భృతి, ఉచిత విద్య ఉపాధి కల్పన
- మహిళలకు అగ్ర తాంబూలం
- జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు
- ఆల్‌తెలుగు ప్రజాపార్టీ బలోపేతానికి ఐక్యంగా కృషి



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : అవినీతి రాజ్యమేలుతున్న ప్రస్తుత తరుణంలో అవినీతి రహిత సమాజ స్థాపన కోసం, అవినీతిరహిత పాలన కోసం **ఆల్ తెలుగు ప్రజా పార్టీ** (ఏటిపిపి) స్థాపించినట్లు, ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు ఐఆర్ఎస్ విఆర్ఎస్ అధికారి డాక్టర్ కె శివ భాగ్యారావు బహుజన అన్నారు. విజయవాడ నగరంలోని గాంధీనగర్ జివిఎస్ రాజు రోడ్డులో గల శ్రీ వెనిగండ్ల హనుమంతరాయ గ్రంథాలయ సమావేశ మందిరంలో సోమవారం పార్టీ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. **క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ దాసరి కేశవుల చేతుల మాదగా ఆల్‌తెలుగు ప్రజాపార్టీ జెండాను ఆవిష్కరించారు. సిడబ్ల్యూసి మెంబర్ నేరెళ్ల కోటేశ్వరరావు చేతుల మీదగా ఆల్ ప్రజాపార్టీ మేనిఫెస్టో ప్రకటించారు.** ఈ సమావేశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ దాసరి కేశవులు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కరీముల్లా, కటికల రవికుమార్, ఏపీ కోశాధికారి డాక్టర్ పరమశివన్, సి డబ్ల్యూ సి మెంబర్ నేరెళ్ల కోటేశ్వరరావు, ఎన్. సంధ్య, తదితరులు పాల్గొని ప్రసంగించారు. నాయకులు, అభిమానులు, కార్యకర్తలను ఉద్దేశించి పార్టీ జాతీయ అధ్యక్షులు రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి డాక్టర్ కె శివ భాగ్యారావు బహుజన మాట్లాడుతూ నేడు కేంద్రంలో, రాష్ట్రంలో ఏ పేరుతో ప్రభుత్వాలు కొనసాగిన మొత్తంగా చూస్తే బిజెపి నే రాజ్యమేలుతోందన్నారు. రాష్ట్రంలో వైసిపి జగన్మోహన్ రెడ్డి, గత సీఎం చంద్రబాబు, పక్కనే ఉన్న తెలంగాణ రాష్ట్రంలోని ప్రస్తుత సీఎం కేసీఆర్



వంటి వ్యక్తులు మోడీకి గులాంగిరి చేస్తున్నారని అన్నారు. ఈ నాయకులు ప్రవేశపెట్టే ప్రతి స్కీము స్కాములతో ముడిపడి ఉన్నదని, పూర్తిస్థాయిలో అవినీతి రాజ్యమేలుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో నిజమైన లబ్ధిదారులకు ఏ ఒక్క సంక్షేమ పథకం సక్రమంగా అమలు కావడంలేదని ఆయన వాపోయారు . అందుకోసమే తమ పార్టీ నూతన సంవత్సర వేడుకలకు ముందుగా డిసెంబర్ మాసంలో ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే పార్టీ నిర్మాణం పట్ల ప్రణాళికాబద్ధంగా ముందడుగులు వేస్తున్నట్లు చెప్పారు. అన్ని వర్గాలలోని మేధావులు, విద్యావంతులు, వివిధ రంగాలలో నిష్ణాతులైన, సమ సమాజ స్థాపనకు నడుంబిగించే ఆశయ సాధకులతో పార్టీని ముందుకు నడిపించే ప్రక్రియకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో సర్పంచ్ పదవి నుండి దేశ ప్రధాని వరకు ఆయా జనాభా నిష్పత్తి ప్రకారంగా రిజర్వేషన్ల ప్రక్రియ అందుబాటులోకి తేనున్నట్లు చెప్పారు. ఈ ప్రక్రియనే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలు కన్నట్లు వివరించారు. వారి ఆశయ సాధనలో భాగంగా జనాభా నిష్పత్తిలో సుమారు 50 శాతం ఉన్న బీసీ సామాజిక వర్గాల నుండి ముఖ్యమంత్రి పదవి అందించేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. ఈ మేరకు పార్టీ నిర్ణయించిన మేనిఫెస్టోను, ప్రణాళికాబద్ధంగా సభలో ప్రవేశపెట్టారు. ప్రపంచంలో ఏ రాజకీయ పార్టీ ఆవిర్భావం నాటికి మేనిఫెస్టో తయారు చేయలేదని, ఆ ఘనత తమ పార్టీకే దక్కుతుందన్నారు. జైలుకు వెళ్లినవారు, నేర ప్రవృత్తి కలిగిన వారికి తమ పార్టీలో స్థానం ఉండదన్నారు. భవిష్యత్తులో నేరపూరితమైన ఆరోపణలు ఉంటే అలాంటి నాయకులను తొలగిస్తామని స్పష్టం చేశారు. కోర్టు నుండి అలాంటివారు క్లీన్ చీట్ తో బయటకు వస్తే అప్పుడు ఆహ్వానించగలమని వివరించారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్న ఎప్పటికీ సమాజంలో వెలుగులోకి రాని అనేక సామాజిక వర్గాలు ఉన్నాయన్నారు. అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తూ ప్రతి సామాజిక వర్గానికి తాము ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఇప్పటికే ఎండోమెంట్ నుండి అనేక రకాలైన 65 లక్షల ఎకరాల భూమి ఉన్నదని, ఆ భూమి మొత్తాన్ని పేద, మధ్యతరగతి రైతుల చే సాగులోకి తీసుకురావడం, ఆహార సమస్యను తొలగించటం తో పాటుగా విదేశాలకు ఎగుమతి సౌకర్యాలను కల్పించటమే లక్ష్యంగా వివరించారు. ప్రతి పంటకు




ముందుగానే గిట్టుబాటు ధరలు ప్రకటించి కొనుగోలు చేస్తామన్నారు. వ్యవసాయానికి ముందుగానే రైతన్నలకు విత్తనాలు ఎరువు లు ఇతర సామాగ్రి ఉచితంగా అందిస్తామని తెలిపారు. వ్యవసా యం వద్దు అనే రైతన్నలను వ్యవసాయమే ముద్దు అనే రీతిగా ప్రోత్సాహకాలను అందిస్తామని చెప్పారు. ప్రతి జిల్లాలో ఆయా ప్రాంతాలలో ప్రత్యేకమైన పంటలను గుర్తించి స్పెషల్ ప్యాకేజీ ఇవ్వనున్నట్లు చెప్పారు. ప్రతి కుటుంబం నుండి పారిశ్రామికవేత్త లుగా ఎదిగేలా ప్రణాళిక బద్ధంగా ముందడుగు వేస్తామన్నారు. కేజీ నుండి పీజీ వరకు ప్రతి ఒక్కరికి ఉచిత విద్య, కనీసం ఐదు లక్షల విలువ కలిగిన వైద్య సేవలు ఉచితంగా అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు. ప్రజలే అన్ని రకాలుగా ద్రవ్య ఉత్పత్తి చేసేలా తయారు చేయడం జరుగుతుందని, ఎవ్వరు ఎవరిపై ఆధారపడకుండా స్వయం సమృద్ధి సాధించే దిశగా ముందుకు తీసుకెళ్తామన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కలలు కన్న సమ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కొనసాగుతున్న వాలంటరీ వ్యవస్థను కొనసాగిస్తామని, అయితే రాజకీయ పార్టీలకు అతీతంగా రెవెన్యూ శాఖకు వాలంటరీ వ్యవస్థను అనుసంధానం చేస్తామని తెలిపారు. ప్రతి వాలంటీర్ కు 15 వేల రూపాయలు జీతం అందించి 50 ఇళ్లలోని ప్రజలం దరికీ స్కిల్ డెవలప్మెంట్స్ అందించే ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. అన్నింటా మహిళలకు అగ్ర తాంబూలం ఇవ్వడంతో పాటు ఎక్కువమంది మహిళలకు ఎమ్మె ల్యేలు, ఎంపీలుగా అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ పార్టీ ద్వారా అన్ని వర్గాలకు సరైన ప్రాతినిధ్యాన్ని అంది స్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. **(మిగతా 2లో..)**

# స్కిల్ కేసులో చంద్రబాబుకి బెయిల్





అమరావతి : టిడిపి అధ్యక్షుడు చంద్రబాబుకి ఊరట లభించింది. స్కిల్ కేసులో సోమవారం ఏపి హైకోర్టు ఆయనకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. ఆగస్ట్ 9న స్కిల్ కేసులో చంద్రబాబు అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. అక్టోబర్ 31న ఆరోగ్య సమస్యలతో నాలుగు వారాలు మధ్యంతర బెయిల్ జారీ చేసింది. ఇప్పుడు రెగ్యులర్ బెయిల్ ఇచ్చిన నేపథ్యంలో, చంద్రబాబు ఈ నెల 28న రాజమండ్రి జైలుకు వెళ్లనక్కర్లేదని హైకోర్టు స్పష్టం చేసింది. మధ్యంతర బెయిల్ సమయంలో విధించిన షరతులు ఈ నెల 28 వరకే వర్తిస్తాయని వివరించింది. చంద్రబాబు నవంబరు 29 నుంచి రాజకీయ సభలు, ఇతర కార్యక్రమాల్లో పాల్గొనవచ్చని హైకోర్టు పేర్కొంది. అయితే ఈ నెల 30న చంద్రబాబు విజయవాడలో ఏసీబీ కోర్టులో హాజరు కావాలని ఆదేశించింది. తన చికిత్సకు సంబంధించిన నివేదికను ఏసీబీ కోర్టుకు సమర్పించాలని స్పష్టం చేసింది.

# విశాఖ ఫిషింగ్ హార్బర్ లో ఘోర అగ్నిప్రమాదం

## 40 బోట్లు ఆహుతి.. 30 కోట్ల మత్స్య సంపద బూడిద

విశాఖ, ప్రజాపాలన ప్రతినిధి: విశాఖ లోని ఫిషింగ్ హార్బర్ లో ఆదివారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో సుమారు 40కి పైగా మరబోట్లు దగ్ధమైనట్టు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఆదివారం రాత్రి 11:30 గంటలు దాటిన తర్వాత జీరో నెంబర్ జట్టీలో మంటలు రేగాయి. క్షణాల్లోనే ఇతర బోట్లకు మంటలు వ్యాపించాయి..ఈ ప్రమాద సమయంలో మనుషులు ఎవరు లేకపోవడంతో ప్రాణ నష్టం జరగలేదని అధికారులు చెబుతున్నారు.. మత్స్యకారులు తమ బోట్లు అన్నింటిని హార్బర్ లోనే లంగరు వేసి ఉంచుతారు. మూడు రోజుల సముద్రం పైకి వేటకు వెళ్లిన బోట్లు కూడా ఆదివారం సాయంత్రానికి తీరానికి చేరాయి. వారిలో రూ. లక్షల విలువ చేసే మత్స్య సంపద బోట్లలోనే ఉంది. ఉదయం వాటిని వేలం వేసి విక్రయించాల్సి ఉంది. ఒక్కో బోటులో సుమారు రూ. 5 నుంచి రూ. 6 లక్షల విలువైన చేపలు ఉన్నాయని మత్స్యకారులు చెబుతున్నారు.ఈ ప్రమాదంలో 40 బోట్లకు పైగా కాలి బూడిద అయ్యినట్లు చెబుతున్నారు.. మొత్తం రూ. 30 కోట్ల ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు.. అర్ధ రాత్రి నుంచి నాలుగు ఫైర్ ఇంజన్లు తీవ్రంగా శ్రమిస్తూ మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు.. కానీ ఇప్పటికి మంటలు అదుపులోకి రాలేదు.. విశాఖ ఫిషింగ్ హార్బర్ చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో భారీ అగ్నిప్రమాదం ఇదే.. మొత్తం 40 బోట్లు వరకు అగ్నికి ఆహుతి అయినట్లు చెబుతున్నారు మత్స్యకారులు.. ఇక బోట్ లలో నిల్వ ఉంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ పదార్థాలు ఉండడంతో భారీ పేలుళ్లు సంభవించాయి.. అయితే ప్రమాదం ఎలా



జరిగిందనే దానిపై ఎలాంటి స్పష్టత రాలేదు.. కళ్ళ ఎదుట జీవనాధారం అయిన బోట్లు మంటలకు ఆహుతి అయిపోతుండడంతో తీవ్ర విషాదంలో ఉన్నాయి మత్స్యకార కుటుంబాలు.. ఈ ఘటన పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు అన్ని కోణాల్లో కేసును దర్యాప్తు చేస్తున్నారు..పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నాయి

# ఇందిరమ్మ రాజ్యం. ఇంటింటా సౌభాగ్యం..



మాజీప్రధాని ఇందిరమ్మకు జోహార్లుఅర్పించిన బూదాల జోసఫ్

ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి :విజయవాడ. ఉక్కు మహిళ భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 106వ జయంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్ట కార్మికుల అనుబంధ సంస్థ అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూదాల జోసఫ్ ఇందిరా గాంధీ విగ్రహమునకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు బ్యాంకులను జాతీయము చేసి 20 సూత్రాల ఆర్థిక పథకాలను ప్రవేశపెట్టి పేదల సంక్షేమమే ధ్యేయముగా ముందు చూపుతో భవిష్యత్తు కార్యచరణ ప్రణాళికను రూపొందించి మరియు పేదలకు ఉచితంగా ఇందిరమ్మ ఇల్లు పంపిణీ చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరమ్మ కు జోహార్లు అర్పించడం జరిగినది

# సీఎం జగన్ పాలనలో రహదారులకు మహర్దశ

## రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ఆశించిన దాని కంటే నియోజకవర్గం మెరుగైన ప్రగతిని సాధిస్తోందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 64 వ డివిజన్ కండ్రిక జంక్షన్ వద్ద 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 9 కోట్లతో ఇన్నర్ రింగ్ రోడ్డులో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ యరగొర్ల తిరుపతమ్మ తో కలిసి సోమవారం ఆయన భూమిపూజ నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ నిధులు, 14 వ ఆర్థిక సంఘం, 15వ ఆర్థిక సంఘం, వీఎంసీ జనరల్ ఫండ్స్.. ఇలా పెద్దఎత్తున నిధులు కేటాయిస్తూ ప్రజావసరాలను తీరుస్తున్నట్లు మల్లాది విష్ణు వెల్లడించారు. ఇందులో భాగంగా రూ. 5 కోట్లతో పైపుల రోడ్డు జంక్షన్ నుంచి జక్కంపూడి జంక్షన్ వరకు 5.3 కి.మీ. మేర బీటీ రోడ్డుతో పాటు.. రూ. 4 కోట్లతో కండ్రిక జంక్షన్ నుంచి ముస్తాబాద్ జంక్షన్ వరకు 4.2 కి.మీ. మేర బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ నుంచి కలకత్తా వెళ్లే వాహనాలతో నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో.. రహదారి నిర్మాణంతో వాహనదారులకు ప్రయాణం మరింత సులభతరం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే రూ. 2.50 కోట్ల నిధులతో చేపట్టిన విజయవాడ – నూజివీడు రహదారి నియోజకవర్గానికే మణిహారంగా మారిందని ఎమ్మెల్యే తెలిపారు. తెలుగుదేశం గత ఐదేళ్ల పాలనలో ఈ ప్రాంతంలో కనీసం ఒక చిన్న రోడ్డు వేసిన పాపాన పోలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత డివిజన్ లో రూ. 12 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. ప్రధానంగా రోడ్లపై దృష్టి సారిస్తూ.. రహదారులను ఎప్పటికప్పుడు ఆధునికీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. రహదారుల నిర్మాణానికి సంబంధించి నాలుగున్నరేళ్లలో సాధించిన ప్రగతిపై త్వరలోనే శ్వేతపత్రం విడుదల చేస్తామని తెలియజేశారు. మరోవైపు రూ. 3.50 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో కండ్రిక నుంచి పాతపాడు వరకు 3 కి.మీ. మేర చేపట్టిన రహదారి పనులు శరవేగంగా జరుగుతున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. రానున్న రోజుల్లో ఈ అభివృద్ధి ఇదే విధంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఈఈ (ఇంజనీరింగ్) శ్రీనివాస్, డీఈ గురునాథం, ఏఈ మాధవ్, నాయకులు యరగొర్ల శ్రీరాములు, ఇస్మాయిల్, జిల్లేళ్ల శివ, పందిరి వాసు, అలంపూర్ విజయ్, ఉమ్మడి వెంకట్రావు, ఉద్దంటి సురేష్, చెక్కా నరసింహారావు, బోరా బుజ్జి, రామిరెడ్డి, జి.వెంకటేశ్వరమ్మ, టి.తులసమ్మ, వై.అనిల్, తదితరులు పాల్గొన్నారు.



## దుర్గ ఘాట్ లో పవిత్ర కృష్ణా నది యందు భక్తులందరూ పవిత్ర స్నానములకు అవకాశం



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి :విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, విజయవాడ: నుండి పవిత్ర దుర్గ ఘాట్ లోని పవిత్ర కృష్ణా నది యందు భక్తులందరూ పవిత్ర స్నానమాచరించుటకు గాను దేవస్థానం వారు ఏర్పాట్లు చేయడమైనది. ఇందులో భాగముగా ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ ఆధ్వర్యంలో పవిత్ర దుర్గా ఘాట్ వద్ద శాస్త్రోక్తముగా పూజలు నిర్వహించి, పవిత్ర స్నానములకు అవకాశం కల్పించడమైనది. భక్తులు విశేషముగా దుర్గా ఘాట్ వద్ద పవిత్ర కృష్ణా నదీ స్నానమాచరించుట జరుగుచున్నది. ఈ కార్యక్రమంలో ఆలయ వైదిక కమిటీ సభ్యులు మారుతీ యజ్ఞ నారాయణ, కార్యనిర్వాహక ఇంజినీర్ లింగం రమాదేవి మరియు ఇంజినీరింగ్ అధికారులు పాల్గొనడం జరిగినది.

# కుప్పంలో కుమ్మేసిన చీరాల తోట కాత్యాయనీ మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు

## విశేష ప్రతిభ కనబరిచి, ప్రశంసా పత్రాలు అందుకున్న చీరాల విద్యార్థినీ, విద్యార్థులు వీక్షకులను అబ్బురపరిచేలా విన్యాసాల ప్రదర్శన



చీరాల, నవంబర్ 20, ప్రజాపాలన : సీనియర్ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్, ఇంటర్నేషనల్ కోచ్, ఇండియన్ కాంటినెంటల్ ప్రెసిడెంట్, కరాటే ఇండియా చీఫ్ టెక్నికల్ డైరెక్టర్ క్యోషి, బ్లాక్ బెల్ట్ 8వ డాన్, ఇండియన్ యమగుచి బిరుదాంకితులు, కరాటే భీష్మ హాన్షి టి.వి.రమణ యే కా కుండా, అతని శిష్యులు సైతం, అంతర్జాతీయ స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచి, వీక్షకులు ఆశ్చర్య చకితులై పోయేలా, పలు విన్యాసాలు ప్రద ర్శిస్తూ, ప్రశంసలు, బహుమతులు పొంది, అంతర్జాతీయ స్థాయిలో చీరాల పేరు మార్మోగి పోయేలా చేస్తున్నారు. ఈ క్రమంలో కుప్పంలో జరి గిన కరాటే విన్యాసాల ప్రదర్శనలో, చీరాల తోట కాత్యాయనీ మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి, పలు పతకాలు సాధించి, రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి తోట. కాత్యాయనీ మార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ సెంటర్ పేరు మార్మోగేలా చేశారు. కుప్పం పట్టణంలో, ర్యు క్యూ కోబుడో షింబు కాన్ అండ్ షోరిన్ ర్యు మ్యూకెన్ కాయ్– ఒకినవా, జపాన్ కరాటే సౌత్ ఆసియా చీఫ్ రెన్షి డాక్టర్ కోబుడో ఏ.యస్.కృష్ణమూర్తి, శాస్త్రీయ సం గీత కళాకారిణి శ్రీమతి తోట కాత్యాయిని మార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ అకాడమీ ఫౌండర్, ట్రెడిషనల్ అండ్ స్పోర్ట్స్ షోటోకాన్ కరాటే–డో ఆర్గనైజే షన్ భారత కాంటినెంటల్ ప్రెసిడెంట్ అండ్ ర్యు క్యూ కోబుడో షింబుకాన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల చీఫ్ హాన్షి టి.వి.రమణ ల ట్రెడిషనల్ అండ్ స్పోర్ట్స్ షోటోకాన్ కరాటే – డో ఆర్గనైజేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ షిహాన్ యమ్.ఏకాంబ రం, బ్లాక్ బెల్ట్ 5వ డాన్, ఇన్ స్ట్రక్టర్స్ జ్యోతిష్ కిరణ్, మోక్షిత్ కిరణ్ ల ఆధ్వర్యంలో,"బో (లాంగ్ స్టిక్ )" సెమినార్ అండ్ ట్రైనింగ్ కాంప్ ను చిత్తూరు జిల్లా కుప్పం పట్టణంలో నిర్వ హించారు. ట్రైనింగ్ క్యాంపు నందు " బో ", "నున్ చాకు " కిహన్స్, ఇంటర్నేషనల్ కటాస్ అయిన " ఆకామినే నో బో కిహన్ కటా ఇచ్చి ", మైజాటో నో నున్ చాకు " నేర్పించారు. ఒకినవా దేశంలో ఆయుధ కళ పుట్టుక, అభివృద్ధి, వాటిని ప్రాచుర్యంలోకి తెచ్చుటకు, మాస్టర్స్ చేసిన కృషి, ఫలితాలు మనం సాధించాలంటే, శ్రద్ధతో అభ్యాసం చెయ్యాలని, డాక్టర్ కోబుడో ఏ.యస్.కృష్ణమూర్తి తెలిపారు. హాన్షి టి.వి.రమణ మా ట్లాడుతూ ప్రకృతి, ప్రపంచం, పూర్వికులు తమ జీవితాలను ధారపోసి అందించారన్నారు. ఆ అభివృద్ధిని మేము మీ వద్దకు తీసుకు వస్తున్నామ ని, మీరు మరింత గొప్పగా మీ తరువాత తరాలకు అందించాలని, చాలా మంది దీన్ని వ్యాపారం చేస్తున్నారని, ఆత్మ సాక్షి గా మనం మంచి మాస్టర్స్ ని ఎంచుకుంటే, మంచి ఆర్ట్ నేర్చుకోగలమని, నేను ఎంచుకున్న మాస్టర్స్ అందరూ గొప్పవారవటం వల్ల, అత్యధిక సిలబస్ నేర్చుకు ని నేర్పిస్తున్నానని, నేర్చుకోకుండా మాస్టర్స్ అయ్యే వారి సంఖ్య పెరిగి పోతుందని, వారి బారినుండి పేరెంట్స్, పిల్లలు, ప్రభుత్వం కూడా జాగ్ర త్త వహించకపోతే, కళ అంతరిస్తుందని, కళ అంతరించాక, ఏమి చేసినా ప్రయోజనం ఉండదని, హాన్షి రమణ ఆవేదన వ్యక్తం చేశారు. కొబు డో క్యాంప్‌లో పాల్గొన్న విద్యార్థులకు, సౌత్ ఆసియా టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కోబుడో ఏ.యస్.కృష్ణమూర్తి సర్టిఫికేట్ లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏ.యస్. కృష్ణమూర్తిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల విద్యార్థినీ, విద్యార్థులు కార్తీక, తేజేస్విని, తెరెసా, సోహన్ హర్ష, చిరంజీవి, తేజుల్, వేద సీయోన్, నిరంజన్, నశ్విన్ సూర్య, దేవా న్ష్, పునీత్ కుమార్, పూజిత్, చరణ్ తేజ, సాయి, దోనేష్, మనీష్, శశాంక్, చిరంత్, విఘ్నేష్, పునీత్ సాయి, జాయ్ ఫిన్, చేతన్, వెంకట్, దినేష్ కుమార్ లు పాల్గొన్నారు.

## ఘనంగా అర్బన్, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, ఆర్య వైశ్య సమ్మేళనం కార్తీక మాస వన సమారాధన



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో బబ్బూరి గ్రౌండ్స్ నందు నిర్వహించిన అంగరంగా వైభవంగా ఆర్య వైశ్య సమ్మేళనం కార్తీక మాస వన సమారాధన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ మంత్రివర్యులు, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి , సెంట్రల్ శాసన సభ్యులు మల్లాది విష్ణు, అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పల్లపోతూ మురలీకృష్ణ (కొండపల్లి బుజ్జి).. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్ , స్టాండింగ్ కమిటీ సభ్యులు గుడివాడ నరేంద్ర. అనేక చోట్ల నుండి పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆర్యవైశ్య సంఘం కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు . తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్, చీరాలకు ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్ అవసరం: మున్సిపల్ కౌన్సిలర్ గుంటూరు ప్రభాకరరావు



చీరాల, నవంబర్ 20, ప్రజాపాలన : అభివృద్ధి జరగాలంటే రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి, చీరాల నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్ అవసరమని, మున్సిపల్ 16వ వార్డ్ కౌన్సిలర్ గుంటూరు ప్రభాకరరావు స్పష్టం చేశారు. సంక్షేమ పాలన కావా లంటే ముఖ్యమంత్రి జగన్ రావాలని, ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, ముఖ్యమంత్రి జగన్ తోనే సాధ్యమని, వైసిపి ప్రభుత్వం హయాంలో ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని అన్నారు. చీరాల నియోజకవర్గ శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, వైయస్సార్ సిపి చీరాల ఇంచార్జీ కరణం వెంకటేష్ ల ఆదేశాల మేరకు, మున్సిపల్ కౌన్సిలర్ గుంటూరు ప్రభాకరరావు అధ్యక్షతన, చీరాల మున్సిపల్ పరిధిలోని క్లస్ట ర్–2లో, పాపరాజుతోట–1 సచివాలయం పరిధిలో, నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కి జగనన్నేఎందుకు కావాలంటే కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. పార్టీ జెండాను,సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరించి, కరపత్రాలను పంపిణీ చేశారు. హాజరైన అతిధులందరికీ, మర్యాదపూర్వకంగా ఘనంగాసన్మానం చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ జంజనంశ్రీనివాసరావు, చీరాల పట్టణఅధ్యక్షులు–2 గుంటూ రు మాధవరావు, వాణిజ్య విభాగ అధ్యక్షులు చీమకుర్తి బాలకృష్ణ, జేసీఎస్ పట్టణ ఇంచార్జీలు దాసరి రామకృష్ణ, కోఆప్షన్ సభ్యులు షేక్ కబీ ర్, కలవకూరీయానాదిరావు, శిఖాకొల్లివెంకటేశ్వర్లు, చేబ్రోలుబాబాజీ, మామిడాలసుబ్బారావు, చిలుకోటిశ్రీను, మేడూరిశివ, ఎం.శివకుమార్, నోడల్ ఆఫీసర్ శివవాణి,మున్సిపల్ అధికారులు,సచివాలయ కన్వీనర్లు, మెప్మా సిబ్బంది,వాలంటీర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగులకు బకాయిలు వెంటనే చెల్లించాలి.. కామనురు శ్రీనివాసులరెడ్డి




కడప : ప్రజాపాలన ప్రతినిధి :విద్యుత్ సంస్థలో పనిచేయుచున్న ట్రాన్స్కో జెన్కో మరియు పంపిణీ సంస్థలలో పనిచేయుచున్న ఉద్యోగులందరికీ వెంటనే వేతన బకాయిలు చెల్లించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కామనురు శ్రీనివాసులరెడ్డి డిమాండ్ చేశారు. ఈరోజు స్థానిక కడప నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో యూనియన్ అధ్యక్షులు బి.ఎన్ నాగసుబ్బయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ యాజమాన్యం ఉద్యోగ సంఘాలతో చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేయాలని ఆయన ఆయన కోరారు. యాజమాన్యం బకాయిలు చెల్లించకపోతే ఉద్యోగులకు ఉద్యమాలే శరణ్యమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులపై తీవ్ర పనిభారం, ఒత్తిడి ఉందని, సర్వీసులకు అనుసరించి పోస్టులు భర్తీ చేయాలని పేర్కొన్నారు. డిస్కాం అధ్యక్షులు ఎన్. శివ శంకర్ మాట్లాడుతూ జిల్లాలో కొంతమంది అధికారులు ఉద్యోగుల పట్ల పక్షపాత ధోరణితో వ్యవహరిస్తు క్రమశిక్షణ చర్యల ఉత్తర్వులు ఇస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీహరి మాట్లాడుతూ జిల్లాలోని విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేలా అధికారులతో మాట్లాడి యూనియన్ కృషి చేస్తుందని తెలియజేశారు. జిల్లా కమిటీ సమావేశమునకు రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయబ్ రసూల్ రాజంపేట డివిజన్ అధ్యక్షుడు ఏరికల రెడ్డి, మైదుకూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి రామ్మోహన్, ప్రొద్దుటూరు డివిజన్ అధ్యక్షులు షరీఫ్, కడప డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శివప్రసాద్ రెడ్డి గోపీనాథ చార్యులు మరియు జిల్లా కమిటీ నాయకులు పాల్గొన్నారు

## ఓటర్ల జాబితాలో అనేక తప్పులు పొరపాట్లపై సబ్ కలెక్టర్ అదితి సింగ్ కి ఆధారాలతో ఫిర్యాదు



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి :విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ముసాయిదా ఓటర్ల జాబితాలో అనేక తప్పులు పొరపాట్లు ఉన్నాయని వీటన్నిటిని తొలగించి ఖచ్చితమైన తుది ఓటర్ల జాబితా విడుదల చేయాలని పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ సూచనల మేరకు ఎన్టీఆర్ జిల్లా సబ్ కలెక్టర్ అదితి సింగ్ కి ఆధారాలతో సహా ఫిర్యాదు చేసిన పశ్చిమ నియోజకవర్గ నాయకులు పొట్నూరి శ్రీనివాసరావు, కొరగంజి వెంకటరమణ, మల్లెపు విజయలక్ష్మి, తిరుపతి అనూష, సోమీ గోవింద్ , బోమ్మ.రాంబాబు, దాసిన . జై కృష్ణ మరియు సొమి.మహేష్.

## ఎస్.ఏ.ఆర్.ఆర్.యం. ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు




చీరాల, నవంబర్ 20, ప్రజాపాలన : ప్రపంచ బాలలదినోత్సవాన్ని పురస్కరించుకొని, చీరాల మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో, చీరాల విఠల్ నగర్ లోని, యస్.ఏ.ఆర్.ఆర్.ఎం.ఉన్నతపాఠశాలలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వీరాంజనేయులు అధ్యక్షతన, న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. బాలలకు సంబంధించిన వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. బాల కార్మిక నిర్మూలన చట్టం, నిర్బంధ ఉచిత విద్యాహక్కు చట్టం, బాల్యవివాహాల నివారణ చట్టం, ఫోక్సో యాక్ట్, మోటార్ వాహనాల చట్టం, తదితర చట్టాల గురించి సవి వరంగా విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో చీరాల బార్ అసోసియేషన్ మాజీఉపాధ్యక్షులు, న్యాయవాది కె.వాసుబాబు, న్యాయవాదు లు ఏ.సతీష్ రెడ్డి, బి.వినీల, పీ.యల్.వి.యస్.డి.మతీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వీరాంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయులు టీ. నాగేశ్వరరావు, విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# అవినీతిరహిత రాజ్యం 'ఏటిపిపి'తోనే సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

**ఉపాధ్యక్షులు కరీముల్లా మాట్లాడుతూ.....** సీక్రెట్ బ్యాలెట్ ఓటు ద్వారా మనం ఎవరికి ఓటు వేస్తున్నామో తెలియదు కాబట్టి కమ్మవాడు లేకపోతే రెడ్డి వాడు ఏదో అనుకుంటారని కాకుండా ఎవరు ఏది చెప్పినా మీకే వేశామని చెప్పుకుంటూ మన ఓటు మనమే వేసుకుని ఊరు ఊరు తిరగ కుండ క్యాడర్ను సంపాదించవచ్చని తెలిపారు.నేడు డిజిటల్ మీడియా చేతిలో ఉంది వాట్సాప్ ద్వారానే ఎన్నో గ్రూపుల్ని ఆడ్ చేసుకుని ఎంతో మందిని మనం ఏకం చేసి 100 మందిని ఒక మీటింగ్ పిలిచే మంచి అవకాశం ఈ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ 20 24 లో ఇక్కడ కూర్చున్న వాళ్ళే ఎమ్మెల్యే కావచ్చు మినిస్టర్ కావచ్చని ఆయనన్నారు .



**కటికల రవికుమార్ ఏపి ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ....** అట్టడుగు వర్గాలతో మాట్లాడినప్పుడు ప్రస్తుతం ఉన్నటువంటి రాజకీయ పార్టీలో విసిగిపోయామని ఏదైనా కొత్త రాజకీయ పార్టీ ఈ రాష్ట్రానికి అవసరమని మెజారిటీ ప్రజలు భావిస్తున్నారని ఆ క్రమంలో నుంచి పుట్టిందే ఆల్ తెలుగు ప్రజా పార్టీ అని ఆయన అన్నారు.




**ఏపీ కోశాధికారి డాక్టర్ పరమశివన్ మాట్లాడుతూ.....** అంధకారంలో మగ్గిపోతున్న ఆంధ్ర రాష్ట్రానికి ఈ ఆల్ తెలుగు ప్రజా పార్టీ ఓ వెలుగు రేఖలా క్రాంతి కిరణాలు వెద జల్లుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు రూపాయి రూపాయి కలిపితే పది రూపాయలు అవుతుందని, అలాగే ఈ పార్టీనంతటిని ఒక్కరే నడిపించాలని అంటే సాధ్యం కాదు కాబట్టి ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి ఆర్థిక వనరులను కూడా సమీకరించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



**ఏపీ స్టేట్ కోఆర్డినేటర్ ఎన్. సంధ్య మాట్లాడుతూ ...** పది రూపాయలు ఖర్చు పెట్టాలంటేనే వదిసార్లు ఆలోచించే ఈ సమాజంలో ఒక డిప్యూటీ కమిషనర్ ఇన్ కమ్ ట్యాక్స్ ఉద్యోగాన్ని సైతం తృణప్రాయంగా వదులుకుని సమాజ సేవకై అంకితమై బడుగు బలహీన వర్గాలకు పేద విద్యార్థులకు తన కంపెనీలో వచ్చినటువంటి లాభాలను చారిటీ రూపంలో ఇస్తూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఈ సొసైటీ కోసం చేస్తున్న వ్యక్తి, ఒక మంచి ఉద్దేశంతో పార్టీని స్థాపించి మనందరికీ ఒక మంచి వేదిక ఏర్పాటు చేసినటువంటి డాక్టర్ కటికలు శివ భాగ్య రావు అభినందనీయులని,అందరూ ఈ పార్టీని మనదేనని ఓన్ చేసుకుందాం అని అన్నారు.



**సిడబ్ల్యుసి సభ్యుడు డాక్టర్ నేరెళ్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ......** రానున్న కాలం ఆల్ ప్రజా పార్టీ దే నని 2024 లో అధికారంలోకి రాబోతున్నామని జోస్యం చెప్పారు.





**సీనియర్ జర్నలిస్ట్ షఫీ మాట్లాడుతూ .....** గత ప్రభుత్వాలు కులాలు మతాలు వర్గాలు పోరు తప్ప సాధించింది ఏమీ లేదని, కూల్చివేతలు, వేధింపులు, లంచాలు, అవినీతి, రౌడియిజం ఇదేనా మన ఆంధ్ర రాష్ట్ర భవితవ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. కారు చీకట్ల లో వెలుగు రేఖలాగా ఆల్ తెలుగు ప్రజా పార్టీ ఈ రాష్ట్రానికి కానుందని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ పార్లమెంటరీ మెంబర్ ఏ బలరాం, కడప బద్వేల్ పార్లమెంట్ మెంబర్ పిచ్చయ్య మ్యాక్స్ సీఈవో అల్లాడి పున్నారావు హెచ్పీసీఎల్ మాజీ డీజీఎం వెంకటేశ్వర్లు ( లు) , మాస్టర్ కి మరియు స్నేహ చానల్స్ ఏపీ మీడియా ఇంచార్జ్ గురజాల శ్రీనివాసరావు స్నేహ పొన్నూరు బ్రాంచ్ మేనేజర్ ప్రకాష్, బాపట్ల స్నేహ గవర్నర్ కాగిత వరప్రసాద్, పార్స్ స్పోక్ పర్సన్ ప్రసాద్ రావు, రిటైర్డ్ రైల్వే ఎంప్లాయ్ ప్రతాప్, బీసీ వర్గ నాయకుడు ఉమామహేశ్వరరావు, ఉండవల్లి శ్రీనివాసరావు, కెకెఎం ఫౌండర్ కుసుమ భోగరాజు, స్నేహ గ్రూపు జిఎం రాముడు, అడ్వైజరీ బోర్డు మెంబర్ రజాక్, రాజ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు





## దొంగ ఓట్లు తొలగింపు ప్రక్రియచేపట్టకపోతే, ప్రజాస్వామ్యానికే పెనుముప్పు: పోతిన మహేష్




ఎన్టీఆర్ జిల్లా : పశ్చిమ నియోజకవర్గ ముసాయిదా ఓటర్ల జాబితా పెద్ద తప్పులతడక్న దొంగ ఓట్లు తొలగింపు ప్రక్రియ చేపట్టకపోతే ప్రజాస్వామ్యానికే పెనుముప్పగలుగుతుంది్న ఓటర్ల జాబితాలో ఫోటో మాత్రమే ఉంచి ఓటరు యొక్క వివరాలు ఎందుకు నమోదు చేయలేదు. 2019 నుంచి 2024 ఈ ఐదు సంవత్సరాల మధ్య 22995 ఓట్లు ఏ విధంగా పెరిగాయి?్న 2023లో 18 సంవత్సరాలు నిండిన ఓటర్లు పశ్చిమ నియోజకవర్గంలో నమోదు చేసుకున్నవారు 1245్న ఓటర్ల జాబితాలో ఒక వ్యక్తికి రెండు ఓట్లు ,మూడు ఓట్లు, నాలుగు ఓట్లు ఏ విధంగా బూతులు లెవెల్ ఆఫీసర్లు నమోదు చేశారు్న మరణించిన వారివి, ఈ ప్రాంతం నుంచి వేరే ప్రాంతానికి వెళ్లిన వారివి, నియోజకవర్గంలో ఒక ఇంటి నుంచి వేరే ఇంటికి మారిన వారి ఓట్లను ముసాయిదా జాబితా నుంచి తొలగించలేదు్న డోర్ నెంబర్లే గుర్తించలేనటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో డిజిటల్ డోర్ నెంబర్లు ఆధారంగా ఓట్లను ఏ విధంగా నమోదు చేశారు. జనసేన పార్టీ పశ్చిమ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కు సంబంధించి ఎన్నికల సంఘం విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాలో అనికే అనేక పొరపాట్లు%ం% తప్పులు నమోదు చేసినారని, వీటిని సవరించకుండా ఖచ్చితమైన ఓటర్ల జాబితా తయారు కాదని . పశ్చిమ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో మరణించిన వారివి, నివాసము మార్పు చెందిన వారివి, ఒకే వ్యక్తికి రెండు ఓట్లు, మూడు ఓట్లు ,నాలుగు ఓట్లు తొలగించనవి , డిజిటల్ డోర్ నెంబర్లు సరియైన పాత డోర్ నెంబర్ల సమాచారం పొందుపరిచనవి , ఫోటో ఉన్న సమాచారం లేని ఓటర్ల యొక్క పూర్తి సమాచారం పొందుపరిచనవి , ఒకే డోర్ నెంబర్లు 20 ఓట్లు 30 ఓట్లు ఉన్న ఇళ్లను పూర్తిస్థాయిలో మరొకసారి పరిశీలించి, కొన్ని డోర్ నెంబర్లు ఎక్కడివో స్థానికులకై తెలియని వాటిలో ఓటర్లను మరల తనిఖీ చేసి, ఖచ్చితమైన ఓటర్ల జాబితాను విడుదల చేయకపోతే ప్రజాస్వామ్యానికే పెనుముప్పన్నారు. 5 సంవత్సరాలలో పశ్చిమ నియోజకవర్గంలో 22995 ఓట్లు ఏవిదంగా పెరిగినాయి ?2019 అసెంబ్లీ ఎన్నికలకు 222465, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ స్థానిక 2021 ఎన్నికలకు 232555 రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలకు 245460 ఓటర్లుగా జాబితాలో ప్రచురించినారు. , పశ్చిమ నియోజకవర్గం లో బోగస్ ఓట్లు కనీసం 15000 ఉన్నాయని కొన్ని డోర్ నెంబర్లు అసలు గుర్తించలేని పరిస్థితుల్లో దొంగ ఓట్లు నమోదు చేశారని అందుకు బూత్ లెవెల్ ఆఫీసర్లు కూడా అధికార పార్టీకి సహకరించారని అనుమానం చాలా స్పష్టంగా కలుగుతుందని, ప్రస్తుత పరిస్థితుల్లో డోర్ నెంబర్ లే గుర్తించలేని పరిస్థితుల్లో ఉంటే డిజిటల్ డోర్ నెంబర్లు ఏ విధంగా గుర్తించగలరో అధికారులుతెలియజేయగలరని ముసాయిదా ఓటర్ల జాబితాను పూర్తిస్థాయిలో సరిచేసి తుది ఓటర్ల జాబితా అన్ని తప్పులను సరిచేసి దొంగ ఓట్లను నకిలీ ఓట్లను ఏరివేసిన తదుపరి విడుదల చేయాలని మహేష్ కోరారు. ఈ సమావేశంలో దాసిన.జై కృష్ణ (గాంధీ), శ్రీనివాస్ మరియు నోచర్ల పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి సాక్షిగా సత్య ప్రమాణం చేసిన ఉంగరాల గణేష్



గోకవరం ప్రజా పాలన నవంబర్ 20 : ఇటీవల కాలంలో జగ్గంపేట నియోజకవర్గంలో టిడిపి జనసేన మనస్పర్థలకు కారణమైన గోకవరం మండలం రంపయర్రంపాలెం ఘటనపై వివరణ ఇస్తూ...రెండు రోజుల క్రితం వాస్తవాలను మీడియా ముందు ఉంచుతూ వివరణ ఇచ్చిన నియోజవర్గ ఐటీడీపీ చాంపియన్ ఉంగరాల గణేష్..ఆయన మరొక అడుగు ముందుకేసి వివాదానికి తెరదించారు . నేను కర్రతో దాడి చేయించలేదని... అలాగే ప్రత్యక్షంగాను నేను దాడి చేయలేదని కచ్చితంగా చెప్పగలనని.. అదే విషయాన్ని తంటి కొండలో వెలసినటువంటి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో సత్య ప్రమాణం చేసి తన యొక్క మాటను నిలబెట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ నాపై వచ్చిన ఆరోపణలకు నేను ఎంతగానో చింతిస్తున్నానని.. ఎందుకంటే టిడిపి జనసేన అధినేతలు అయినటువంటి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ప్రజా శ్రేయస్సు కోసం ఒక మహోన్నతమైన నిర్ణయం తీసుకుని పొత్తు పెట్టుకోవడం జరిగిందని వారి యొక్క ఆశయాలకు భంగం కలగకుండా చూసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని గణేష్ తెలిపారు. ఈ విషయం పై నియోజకవర్గ జనసేన పార్టీ కార్యకర్తలు ,పవన్ కళ్యాణ్ అభిమానులు దయచేసి అర్థంచేసుకోవాలని వాస్తవాలని గ్రహించాలని,ఈ యొక్క వివాదాలకు తెరదించాలనే ఆలోచనతోనే శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధికి రావడం జరిగిందని గణేష్ తెలిపారు.

## ఏపీకి మళ్ళీ జగనే రావాలి: ఎమ్మెల్యే పర్వత

ఏలేశ్వరం ప్రజాపాలన ప్రతినిధి. కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం జె.అన్నవరం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు అడపా పార్థసారథి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పర్వత పూర్ణ చంద్ర ప్రసాద్ హాజరై పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాని ఆవిష్కరించి,గ్రామంలో ఇప్పటివరకు లబ్ది పొందిన సంక్షేమ పథకాల వివరాలని డిస్ప్లే బోర్డులో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాల వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న,బడుగు బలహీన వర్గాల ప్రజల పిల్లల యొక్క భవిష్యత్తు బంగారు బాట వేయాలన్న,ప్రజలకు నిరంతరం వైద్యశాలలు అందుబాటులో ఉండాలన్న, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అవినీతి రహితంగా అమలుపరచాలన్న,ప్రతి పేదవానికి ఇల్లు కావాలన్న, రాష్ట్రము సర్వతో ముఖా అభివృద్ధి చెందాలన్న, రాష్ట్రము సుభిక్షంగా ఉండాలన్న మరల ఖచ్చితంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరలా ఈ రాష్ట్రానికి 2024లో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో అఖండ మెజార్టీతో ప్రజలు గెలిపించవలసిన అవసరం ఉందని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం నగర పంచాయతీ ఛైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య,జడ్పీటీసీ నీరుకొండ రామకుమారి సత్యనారాయణ,వైస్ ఎంపీపీ చిక్కాల రాజ్యలక్ష్మి లక్ష్మణరావు,సొసైటీ ఛైర్మన్ కొండపల్లి వెంకటేశ్వరరావు, కాలారి సత్తిబాబు,పెదనాపల్లి సర్పంచ్ బుద్ధ సూర్య ప్రకాష్, సింగిరెడ్డి సోమన్నదొర,సఖిరెడ్డి బుజ్జి,సోషల్ మీడియా కో కన్వీనర్ ఉమ్మిడి వెంకటరమణ,అధిక సంఖ్యలో వైసిపి నాయకులు,కార్యకర్తలుఅభిమానులు పాల్గొన్నారు.



## రైల్వే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్నో రకాల శస్త్ర చికిత్సలు చేస్తున్న డాక్టర్ దయాకర్

రైల్వే కోడూరు నియోజకవర్గం నవంబర్ 20 :అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంతో మంచి ట్రీట్మెంట్ జరుగుతుందని స్థానికులు చెప్పున్నారు. రోజురోజుకు పెరుగుతున్న ఓపీ సంఖ్య ప్రతిరోజు 250 ,నుంచి 300, వరకు ఉంటుందని అంటున్నారు. డాక్టర్ దయాకర్ మాట్లాడుతూ ప్రతిరోజు మనకు ఆధునికమైన ల్యాబ్ ఉన్నందువలన 50 మంది వరకు టెస్టింగ్ వస్తున్నారు అని, అదే శుక్రవారం అయితే, ఓపీ 300 నుంచి 350 ఉంటాయని, 100 పైన ల్యాబ్ టెస్టింగ్ కి వస్తారని అలాగే శుక్రవారం షుగర్ పేషెంట్లు మరియు బిపి పేషెంట్లకు టెస్టింగ్లు జరుగును. గురువారం మరియు శనివారం ప్రసవ ఆపరేషన్లు ఉంటాయని ప్రతి గురువారం గర్భవతులు స్కానింగ్ ఉంటాయని మరియు మన ఆసుపత్రిలో ఎన్నో రకాల గడ్డలకు సంబంధించి మహిళలకి రొమ్ములో గడ్డలు ఏ రకమైన గడ్డను కూడా ఇక్కడ స్కానింగ్ చేసి పరీక్షించి ఆపరేషన్ చేస్తున్నాము. వర్షాకాలం వచ్చినప్పుడు జ్వరాలు డెంగ్యూ, మలేరియా , ఇంకా కొన్ని రకాల జ్వరాలకు మంచి ట్రీట్మెంట్ జరుగుతుంది. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను ఉపయోగించుకోవాలని ఏ ఒక్కరికి బాగా లేకున్నా ప్రైవేట్ హాస్పిటల్ కి పోయే అలవాటైపోయిందని అలాకాకుండా మీరు కూడా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి పరీక్షలు చేయించుకుని ట్రీట్మెంట్ తీసుకుంటే బావుంటుందని అని అన్నారు. ఏడు మంది డాక్టర్స్ ఉన్నారు, మరియు 30 మంది నర్సింగ్ , ల్యాబ్ టెక్నీషియన్లు మరియు క్లీనింగ్ చేసేవారు కూడా ఉన్నారు. త్వరలోనే కొత్త ఆసుపత్రి ప్రారంభించబడుతుంది. కోడూరు చుట్టు పక్కల ప్రాంతంలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుతుంటాయి అలాంటి కేసులకు కూడ 24 హౌవర్స్ అందుబాటు లో వుండి వాటికి తగిన ట్రీట్మెంట్ చేయడం జరుగుతుంది.. అప్పుడు మనకు తిరుపతి కడప లాంటి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళకుండా ప్రతి ఒక్క ట్రీట్మెంట్ ఇక్కడే ఉంటుందని అన్నారు. కోడూరు ప్రభుత్వాసుపత్రిలో ట్రీట్మెంట్ సరిలేదని మాట రాకూడదని ఉద్దేశంతో ప్రతి ఒక్కరూ శయ శక్తుల వాళ్ళ పనిని 100% చేస్తున్నారు. ఇక్కడికి వచ్చే పేషెంట్లు అందరూ పేదవారే అని వారికి ఎటువంటి ఇబ్బంది కలగకూడదని ఉద్దేశంతో మంచి ట్రీట్మెంట్ ఇస్తూ కోడూరు ప్రభుత్వ ఆసుపత్రి ఎంతో మంచి ట్రీట్మెంట్ ఇస్తున్నారని వచ్చినవారు అంటున్నారు. ఈరోజు రొమ్ములో గడ్డ ఉండి బాధపడుతున్న ఒక మహిళకి ఆపరేషన్ చేయడం జరిగింది. ఈ ఆపరేషన్ డాక్టర్ దయాకర్ చేయటం జరిగింది .ఆ మహిళ కుటుంబంలో మాట్లాడుతూ మేము తిరుపతికి వెళ్లి చూపించుకుంటే వేళల్లో డబ్బులు అడగడం జరిగింది. రైల్వే కోడూరు ప్రభుత్వాసుపత్రిలో ఆపరేషన్ చేసి డాక్టర్ సార్ మాకు ఎంతో మేలు చేశారని వారన్నారు. రాత్రి వేళల్లో డాక్టర్లు అందుబాటులో ఉంటే సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని, కోడూరులో 9 గంటలు దాటితే డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదని కొంత మంది రోగులు ఈ సందర్భంగా తెలిపారు

## సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్ లో కోలాహలంగా పోటీలు

విశాఖపట్టణం, నవంబర్ 20: బాలలదినోత్సవం... పుస్తక వారోత్సవాల సందర్భంగా విశాఖపట్టణం గాజువాక లోని సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్ లో పలు రకాల అంశాలపై ఎంతో కోలాహలంగా చిన్నారుల మధ్య ఆసక్తికర పోటీలు జరిగాయి. శాస్త్రీయ నృత్య పోటీలో ఐదో తరగతికి చెందిన... సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు మనమరాలు వేదుల కృత్తిక, అదే తరగతి చెందిన యోక్షిత్ లు వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి భారతి విజేతలకు మెడల్స్ అందించారు. చైర్మన్ వాస శ్రీనివాసరావు, డైరెక్టర్ వాస మాధవి విజేతలను అభినందించారు.

## మైదుకూరులో సామాజిక సాధికార బస్సు యాత్ర

మైదుకూరు ప్రజా పాలన ప్రతినిధి: కడప జిల్లా మైదుకూరు పట్టణంలో అధికార పార్టీ వైసీపీ సామాజిక సాధికార బస్సుయాత్ర కార్యక్రమం నిర్వహించింది, డిప్యూటీ సీఎంలు అంజాద్ భాషా ,నారాయణస్వామి, లు మాట్లాడుతూ,టిడిపి అధినేత చంద్రబాబుపై విమర్శలు గుప్పించారుజూపూడి ప్రభాకర్ మాట్లాడుతూ, దాచుకో దోచుకో పంచుకో అనేది చంద్రబాబు సిద్ధాంతమని కౌంటర్లు వేశారు కానీ వైసీపీ ప్రభుత్వం టిడిపిలా కాదని అన్నారు, ఎన్నడూ లేని విధంగా విద్య కోసం 65 వేల కోట్లు వైసిపి ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు ఈ దేశంలో సామాజిక న్యాయాన్ని అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కొనియాడారు,కడప ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వం నాలుగున్నర సంవత్సర కాలంలో సామాజిక సాధికారత అంటే ఎలా ఉంటుందో చేతల్లో చేసి చూపించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు, ఈ సందర్భంగా వైద్యశాఖ మంత్రి విడుదల రజిని మాట్లాడుతూ, సామాజిక సాధికార బస్సు యాత్ర ఆనాడు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి , శ్రీకారం చుట్టారని ఈనాడు జగన్ మోహన్ రెడ్డి సహకారం చేస్తూ అడవులు ముందుకు వేస్తున్నారని బీసీలు ఎస్టీలు ఎస్సీలు మైనారిటీలను 21, మందిలో 17 మందిని క్యాబినెట్లోకి తీసుకున్న ఘనత జగన్ ప్రభుత్వంది అని వైద్య రంగంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా ఈ రాష్ట్రానికి 17 గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు ముందుకు తీసుకురావడం గొప్ప ఆలోచనని ఆమె అన్నారు, శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధిలో మన రాష్ట్రం ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు మునుపెన్నడలేని విధంగా ప్రభుత్వంలో మైదుకూరు అనేక విధాల అభివృద్ధి చెందిందన్నారు,సామాజిక సాధికార సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, మైదుకూరు వైఎస్ఆర్సిపి సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి, బ్రహ్మంగారిమఠం జడ్పీటీసీ రామ గోవింద రెడ్డి, ఎంపిపి వీర నారాయణరెడ్డి, సహకార సంఘం చైర్మన్ సుబ్బారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాజా నాయుడు, మైదుకూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మన్యం శంకర్ రెడ్డి, నాగిశెట్టి పల్లె సర్పంచ్ అనంతరెడ్డి, వాకమల్ల నరసింహారెడ్డి, దిరసవంచ పంచాయితీ సర్పంచ్ అమీర్ భాషా,బసిరెడ్డి దుగ్గిరెడ్డి, గాజుల రామయ్య, సోమయ్య , జోగయ్య తో సహా మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు ఉన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
NEWS IS RIGHT

## సంపాదకీయం

**మంగళవారం 21, నవంబరు 2023**

# ఇంకా రగులుతున్న మణిపూర్

మణిపూర్‌లో హింస 90 శాతం అదుపులోకొచ్చిందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రకటించారు. ఆరు నెలలుగా జాతి విద్వేషాలు నిరాటంకంగా ఇప్పటికీ సాగుతూ, అప్పుడప్పుడూ మంటలు చెలరేగుతునే వున్నాయి. దేశ విభజన సమయంలో జరిగిన హింస కంటే ఈ హింస చాలా ఎక్కువ. దేశవిభజన సమయంలో జాతి విద్వేషాలు చెలరేగినప్పటికీ, మెజారిటీ ప్రజలు నివసించే అనేక ప్రాంతాల్లో మైనారిటీ ప్రజలు కొనసాగారు. ఇటీవల అల్లర్లు చెలరేగిన పంజాబ్‌లోని మలేర్‌కొట్లలో, హర్యానాలోని 'నూ'లో శాంతి సామరస్యత నెలకొంది. పాకిస్థాన్‌లోని సింధ్ ప్రావిన్స్‌లో కానీ, బంగ్లాదేశ్‌లో కానీ హిందూ మైనారిటీలు క్షేమంగా ఉన్నారు. మణిపూర్‌లో పరిస్థితి మాత్రం ఇందుకు భిన్నంగా ఉంది. మణిపూర్‌లో మెయితీ, కుకీల మధ్య జాతివిభజన ఏర్పడింది. జాతి విద్వేషాలు మొదలవగానే మెయితీలు ఎక్కువగా ఉన్న లోయ ప్రాంతాల నుంచి కుకీలు ఖాళీ చేసి వెళ్ళిపోయారు. అలాగే కుకీలు అధికంగావున్న కొండప్రాంతం నుంచి మెయితీలు ఖాళీచేసి వెళ్ళిపోయారు. వారి మధ్య విభజన పూర్తయి, దేశాల మధ్య సరిహద్దుల్లా విభజన రేఖకు ఇరువైపులా భద్రతా దళాలు మోహరించి, అటువాళ్ళు ఇటు, ఇటు వాళ్ళు అటు వెళ్ళడం ఆగిపోయింది. పోలీసుల నుంచి, రిజర్వు బెటాలియన్ ఆయుధాగారం నుంచి వేలాది ఆటోమేటిక్ ఆయుధాలు, రాకెట్ లాంచర్లు, లక్షల సంఖ్యలో మందుగుండు సామాగ్రిని ఎత్తుకుపోయారు. సాయుధ ముఠాలు సాధారణ పౌరులపైన చేపట్టే హింసాత్మక దాడులలో వీటిని ఉపయోగించాయి. ఎత్తుకెళ్ళిన ఆయుధాలను అప్పగించేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి ఎలాంటి ఫలితం లేదు. ఈ జాతి విద్వేష హింసలో 200 మంది ప్రాణాలను కోల్పోగా, 75 వేల మంది తమ నివాస ప్రాంతాల నుంచి తరలిపోయారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఉన్న బిజెపి ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోలేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థత వల్ల ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. 'ప్రజల ఆగ్రహం, నిరసనలు నిదానంగా పెరుగుతున్నాయి. పరిస్థితిని చక్కదిద్దడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని పరిస్థితులు నలుదిక్కులా చూపిస్తున్నాయి' అని బిజెపి రాష్ట్ర విభాగం కేంద్రానికి రాసిన లేఖలో పేర్కొంది. ముఖ్యమంత్రి మెయితీ వర్గానికి చెందినప్పటికీ, ఆ వర్గం విశ్వాసాన్నికూడా కోల్పోవడమే కాకుండా, ఆయనింటితో పాటు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి ఇంటిపైన కూడా దాడి జరిగింది. ప్రజానీకం ఇతర జాతి నుంచి రక్షణ కోసం ప్రభుత్వంపైన కాకుండా, గ్రామ రక్షణ కమిటీలపైనే ఆధారపడ్డారు. తమ ఆయుధాగారాన్ని దోచుకుపోయిన అల్లరి మూకకు రాష్ట్ర పోలీసులు లొంగిపోయినట్టు వ్యవహరిస్తున్నారు. తమ ఆయుధాగారాన్ని రక్షించుకోలేని పోలీసు వ్యవస్థ తమకు రక్షణ కల్పిస్తుందనే నమ్మకాన్ని ప్రజలు కోల్పోయారు. పోలీసు వ్యవస్థే కాదు, అధికారుల వ్యవస్థ కూడా అచేతనంగా తయారైపోయిది. రాష్ట్ర వ్యవస్థలపైన ప్రజల నమ్మకం సడలిపోయింది. అంతర్యుద్ధంలో వలే ప్రభుత్వం ఇక ఏ మాత్రం నడిచే స్థితిలేదు. మణిపూర్‌లో పరిస్థితిని అదుపు చేయలేకపోయినట్టయితే, ఈశాన్య రాష్ట్రాలలో నెలకొన్న శాంతి, సుస్థిరత దెబ్బ తింటుంది. ఇంత జరుగుతున్నా బీరేన్ సింగ్ ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వం విశ్వాసాన్ని ప్రకటించడమే ఆశ్చర్యకరం. శాంతి భద్రతల సమస్యపై ముఖ్యమంత్రి సహకరిస్తుండడం వల్ల ఆయన్ని తొలగించాల్సిన అవసరం లేదని కేంద్ర హోం శాఖామంత్రి ప్రకటించారు. సాధారణ పరిస్థితులు నెలకొనడానికి రాష్ట్రపతి పాలన విధించక తప్పదు. రాష్ట్ర పోలీసులకు, అసోం రైఫిల్స్‌కు మధ్య సయోధ్య లేకపోవడం వల్ల కూడా రాష్ట్రపతి పాలన విధించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మెయితీలు నివసించే 19 పోలీస్ స్టేషన్ల పరిధిని వదిలేసి, కుకీలు నివసించే ప్రాంతమంతా సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని (ఎఎఫ్ఎస్‌పిఎ) అమలు చేయడం ప్రభుత్వ పక్షపాత ధోరణికి నిదర్శనం. ఫలితంగా మెయితీ తిరుగుబాటు సాయుధ దళాలు దొంగిలించిన ఆయుధాలతో చెలరేగిపోతున్నారు. జాతి వైరాలతో విభజితమైన పోలీసుల రోజువారీ పని పద్ధతులపైన ఈ అధికారికి ఎలాంటి అదుపు లేకుండా పోయింది. పరిస్థితిని అదుపు చేయాల్సిన బాధ్యత వున్న పోలీసులు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారు. ఒక వర్గానికి చెందిన పోలీసులు మరొక వర్గం వారు నివసించే ప్రాంతంలో గస్తీ తిరుగలేకపోతున్నారు. ఈ గొడవలకు హిందూ క్రైస్తవ ఘర్షణలుగా రంగు పులమడానికి రెండు వందల చర్చిలను, పన్నెండు దేవాలయాలను దగ్ధం చేసి, వాటిని దోచుకున్నారు. మన పొరుగునున్న చైనా మన సమస్యలపై కాచుకు కూర్చునుండడంతో, ఈ సమస్య మన సమగ్రతకు ముప్పు ఏర్పడనుంది. జాతుల మధ్య అనుమానాలు, అపార్థాలు చాలా లోతుగా వున్న ఈ సమయంలో సాధారణ స్థితికి రావడానికి చాలా కాలం పడుతుంది. తొలుతే రాష్ట్రపతి పాలన విధించవలసి వుంది. అది జరగకపోయేసరికి పరిస్థితిని అదుపు చేయడానికి కేంద్ర బలగాలను, అవసరమైతే సైన్యాన్ని దించవలసి ఉంది. ఇప్పటికైనా రాష్ట్రపతి పాలన విధించి, స్థానిక జాతి వైరంతో సంబంధం లేని కేంద్ర బలగాలను దించినట్టయితే ప్రజల్లో విశ్వాసాన్ని పాదుకొల్పవచ్చు. మెయితీ వర్గం వైపు వున్న రాష్ట్ర పోలీసులు ఈ పనులను చేయలేరు. మరొక వైపు అసోం రైఫిల్స్ కూడా కుకీల వైపు పక్షపాత ధోరణితో వుందని మెయితీల ఆరోపణ. రాష్ట్రపతి పాలన విధించినట్టయితే, ప్రజల దృష్టిలో చట్టబద్ధ పాలన సాగించే అర్హత కోల్పోయిన ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌ను తొలగించి, ప్రజల్లో విశ్వాసాన్ని నింపాలి. దుండగులు ఎత్తుకుపోయిన ఆయుధాలను తిరిగి అప్పగించాలి. ఇందు కోసం భద్రతా దళాలు గాలింపు చర్యలు చేపట్టాలి. నేరస్థులను సాధ్యమైనంత త్వరగా శిక్షించడానికి స్పెషల్ ఇన్‌వెస్టిగేటింగ్ టీమ్స్‌ను, ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలి. బాధితులను దగ్గరకు చేర్చుకోవాలంటే దారుణమైన హింసకు పాల్పడినవారిని, ముఖ్యంగా మహిళలు, పిల్లలపైన హింసకు పాల్పడినవారిని న్యాయస్థానాల ముందునిలబెట్టాలి. ఘర్షణ జరిగిన ప్రాంతాల్లో అధికారులు తరుచూ పర్యటించి, పరిస్థితిని అంచనా వేస్తూ, ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలి. అవసరమైన చోట ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని కల్పించాలి. ఈశాన్య ప్రాంతాల్లో గౌరవప్రదంగా ఉండే 'గావోన్ బుద్ధాస్' అనే గ్రామాధికారులు, మహిళా సంఘాలతో కలిపి జాతుల మధ్య చర్చలు మొదలు పెట్టి, తద్వారా ప్రజల మధ్య వున్న అపోహలను తొలగించాలి. భిన్నజాతుల మధ్య పరస్పర అవగాహన, స్నేహంతో మాత్రమే హింసను ఎదుర్కోగలం. మణిపూర్‌లో ఘర్షణలకు కారణమైన మయన్మార్ నుంచి చొరబడి ఇక్కడ స్థిర నివాసం ఏర్పరచుకోకుండా సరిహద్దులను కట్టుదిట్టం చేయాలి. స్థానిక గిరిజనులు స్వేచ్ఛగా వెళ్ళి రావడానికి అనుకూలంగా స్వేచ్ఛగా తిరుగాడే ప్రాంతంగా అమలు చేయడానికి, రికార్డులను నిర్వహించడానికి సరిహద్దు భద్రతా బలగాలు సమర్థవంతంగా పని చేయాలి. మణిపూర్‌లో, ఇతర ఈశాన్య రాష్ట్రాల్లో ఆంతరంగిక భద్రత ప్రాథమిక బాధ్యతగా పని చేసే అసోం రైఫిల్స్‌కు ఆ పనులను కేటాయించాలి. మారుమూల కొండ ప్రాంతాల్లో మంచి పరిపాలన కోసం హిల్ కమ్యూనిటీలను ఏర్పాటు చేయాలి. ప్రధానమైన సమస్య ఏమిటంటే, లోయలో ఆక్రమించుకున్న మెయితీల చేతిలోనే అభివృద్ధి అంతా కేంద్రీకృతమైందనేది కుకీల ఆరోపణ. మారుమూల ఉన్న కొండ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేయాలి.

# మత్స్యకారుల బ్రతుకు జీవన చిత్రం మారేనా?

నేడే ప్రపంచ మత్స్య దినోత్సవం. ప్రతి సంవత్సరం నవంబర్ 21 వ తారీఖున ప్రపంచ మత్స్య దినోత్సవంగా జరుపుకోవాలని 1997లో న్యూఢిల్లీలో సమావేశమైన 18 దేశాల ప్రతినిధులు నిర్ణయించడంతో అప్పటినుండి నవంబర్ 21వ తారీకు ను ప్రపంచ మత్స్య దినోత్సవం గా జరుపుకుంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా మత్స్య సంపద నిలువలను కొనసాగించడం, చిన్నచిన్న సమూహాలుగా ఉన్న మత్స్యకారుల జీవన స్థితిగతులను మెరుగుపరచడం, ప్రపంచానికి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడంలో తోడ్పాటును ఇవ్వటం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యాలుగా అప్పట్లో పేర్కొనడం జరిగింది. ఐక్యరాజ్యసమితి యొక్క ఆహార మరియు వ్యవసాయ సంస్థ యొక్క కొత్త నివేదిక ప్రకారం, గ్లోబల్ ఫిషరీస్ మరియు ఆక్వాకల్చర్ ఉత్పత్తి రికార్డు స్థాయిలో ఉంది మరియు భవిష్యత్తులో ఆహారం మరియు పోషణను అందించడంలో ఈ రంగం మరింత ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది . ద్వైవార్షిక నివేదిక, స్టేట్ ఆఫ్ వరల్డ్ ఫిషరీస్ అండ్ ఆక్వాకల్చర్ 2020లో మత్స్య మరియు ఆక్వాకల్చర్ ఉత్పత్తి రికార్డు స్థాయిలో 214 మిలియన్ టన్నులకు చేరుకుందని అంచనా వేయడం జరిగింది అయితే నీరు,ఆహార వినియోగం (ఆల్గే మినహా) సగటు వార్షిక రేటు 3.0 శాతం పెరిగింది. 1961 నుండి వార్షిక ప్రపంచ జనాభా పెరుగుదల కంటే దాదాపు రెండింతలు. సముద్ర మత్స్య వనరుల సుస్థిరత ఆందోళన కలిగిస్తున్నప్పటికీ , చాలా వరకు భూమిపైన వేట, స్థిరమైన వనరుల నుండి వస్తున్నాయి

**బ్లూ ట్రాన్స్ఫర్మేషన్ తప్పనిసరి**

సస్టైనబుల్ డెవలప్మెంట్ సాధించాలని యూఎన్ఓ లక్ష్యాలకు అనుగుణంగా పౌర సమాజానికి నాణ్యమైన పోషకాహారాన్ని అందించవలసి ఉంది ఈ దిశగా ఆహార ధాన్యాల ఉత్పత్తి కావలసిన స్థాయిలో సుస్థిరంగా లేకపోవడంతో ప్రపంచం యావత్తు బ్లూ ట్రాన్స్ఫర్మేషన్ వైపు వెళ్ళవలసిన అవసరం ఉంది అని యుఎన్ఓ గుర్తించింది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు 2030 ఎజెండాలో ఆకలి మరియు ఆహార భద్రతను ఎదుర్కోవడం పేదరికం తగ్గించడంలో సముద్ర ఉత్పత్తులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు దీనికోసం బ్లూ ట్రాన్స్ఫర్మేషన్ అనేది తప్పనిసరి ఫిషరీస్ ఆక్వా కల్చర్ ప్రపంచ ఆహార ఉత్పత్తి వ్యవస్థలోనూ ఆహార భద్రత లోను జీవనోపాధి కల్పించడంలోనూ మానవ గౌరవం మరియు సహజ వనరులను కాపాడటంలోనూ ప్రముఖ పాత్ర వహిస్తుంది. సరైన ఆహారం అందించాలంటే నీటి కింద జీవితం గురించి అర్థం చేసుకోవాలి భూమి పైన వ్యవసాయంతో పోల్చినప్పుడు నీటి కింద జీవితం మానవాళికి సరైన తోడ్పాటుని అందిస్తుంది దీనిలో భాగంగానే సముద్రాలు కాలుష్యం కాకుండా కాపాడుకోవడం జీవవైవిధ్యాన్ని పరిరక్షిస్తూనే చేపల వేటను కొనసాగించడం నీరు ఆమ్లీకరణ చెందకుండ కాపాడుకోవడం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది

**ప్రపంచ మత్స్య సంపదలో మన దేశం ఆవశ్యకత**

ప్రపంచ చేపల ఉత్పత్తిలో 8% వాటాతో, భారతదేశం 3వ అతిపెద్ద చేపల ఉత్పత్తిదారు, 2వ అతిపెద్ద ఆక్వాకల్చర్ ఉత్పత్తిదారు, అతిపెద్ద రొయ్యల ఉత్పత్తిదారు మరియు ప్రపంచంలో 4వ అతిపెద్ద మత్స్య



ఎగుమతిదారు. దేశంలోని 3 కోట్ల మంది మత్స్యకారులు మరియు మత్స్యకారులకు స్థిరమైన ఆదాయాలు మరియు జీవనోపాధిని అందించడంలో ఈ రంగం కీలకమైనది. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన FY 2024-25 నాటికి 22 MMT చేపల ఉత్పత్తిని మరియు రూ. 1 లక్ష కోట్ల ఎగుమతులను లక్ష్యంగా చేసుకుంది. ఈ సందర్భంగా 2023 మత్స్య దినోత్సవానికి లక్ష్యాలుగాస్థిరమైన నిల్వలు మరియు ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థను నిర్ధారించడానికి ప్రపంచ మత్స్య సంపదను ప్రపంచం నిర్వహించే విధానాన్ని మార్చడం ప్రభుత్వ ఎంపిక చేసుకుంది అలాగే, భారత ప్రభుత్వం లోతట్టు, సముద్ర, కొండ ఈశాన్య ప్రాంతం, లోతట్టు, సముద్ర, కొండ ఈశాన్య ప్రాంతాలలో మత్స్య సంపదను పెంపొందించాలని నిర్ణయించారు

**ఆంధ్రప్రదేశ్ అంతరంగం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశంలోని రెండవ అతిపెద్ద తీరరేఖ గల రాష్ట్రంగా ప్రసిద్ధి పొందింది. 974 కిలోమీటర్ల తీరప్రాంతం, 33,227 కిలోమీటర్ల కాంటినెంటల్ షెల్ఫ్ ప్రాంతం, 555 సముద్ర మత్స్యకారుల గ్రామాలు, 4 ఫిషింగ్ హార్బర్‌లు, 350 ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలు, 31,147 ఫిషింగ్ క్రాఫ్ట్‌లు, 65 కోల్డ్ స్టోరేజీలు, 64 శీతల గిడ్డంగులు, 64 సంభావ్య మరియు విభిన్నమైన నీటి వనరులతో ఉంది. 1.74 లక్షల హెక్టార్ల ఉప్పునీటి విస్తీర్ణం మరియు సుమారు 8 లక్షల హెక్టార్ల మంచినీటి వనరులు ఉన్నాయి. మొత్తం చేపలు మరియు రొయ్యల ఉత్పత్తి మరియు చేప ఉత్పత్తుల మొత్తం విలువ రెండింటిలోనూ మత్స్య రంగంలో దేశంలోనే %ూ% రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచింది. రాష్ట్ర జిఎస్‌డిపిలో మత్స్య రంగం వాటా 7.40%. ఈ రంగం రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 14.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తోంది.

**మత్స్య సమూహాలు, మత్స్యకారుల జీవనస్థితి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత్స్య సమూహాలు మరియు మత్స్యకారులు జీవన స్థితిగతులు మెరుగుపడవలసిన అవసరం ఉంది భారతీయ సామాజిక పరిస్థితులకు అనుగుణంగా సాంప్రదాయ మత్స్యకారులుగా కొన్ని కులాల వారిని సమాజం పేర్కొంటూ ఉంది వారిలో బెస్త, జాలరి, గంగపుత్ర, నెయ్యల, పట్టపు, గంగవార్, గూండ్ల, వాడబలిజ, అగ్నికుల క్షత్రియ, పల్లె. ఈకులాలలో అత్యధికులు చాపల వేటలో ఉండటం వల్ల ఈ కులాలను మత్స్యకార కులాలుగా వాడుక భాషలో ఉపయోగిస్తున్నారు. ఈ కులాలలోని వారు కొన్ని ప్రత్యేకమైన సంస్కృతులను సాంప్రదాయాలను పాటిస్తూ చాపలు వేటనే ప్రధానంగా చేస్తూ ఉంటారు కోస్తా ప్రాంతంలో ఉన్నవారు సముద్రం పైన వేటను ప్రధానంగా చేసుకోగా రాయలసీమ ప్రాంతంలో ఉన్నవారు చెరువులు నదులలో చేపల వేట కొనసాగిస్తున్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మత్స్య సంపదలో విశేషమైన అభివృద్ధిని సాధించడానికి ఈ సాంప్రదాయ కులాల వద్ద ఉన్న నైపుణ్యం,తెగువ,సాహసాలే ప్రధాన కారణం. ప్రపంచవ్యాప్తంగా పేర్కొనదగిన ఏడు కఠినమైన వృత్తులలో చేపల వేట ఒకటి. దానిని అలవోకగా సాధిస్తున్న మత్స్యకార కులాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయంటే అతిశయోక్తి లేదనే చెప్పవచ్చు. చాపలు వేట కోసం వివిధ ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితులు ఉండటం వల్ల మత్స్యకార బాలబాలికలు విద్యకు దూరం అవుతున్నారు. వారికి కావలసిన పడవలు,వలలు ఇతర వేట సామాగ్రిని వారే స్వయంగా సమకూర్చుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి ఇందు కొరకు ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చిన దాఖలాలు లేవు. వేటాడి బయటకు తెచ్చిన విలువైన మత్స్య సంపద చెడిపోకుండా ఆధునిక పద్ధతులను అనుసరించడానికి కావలసిన శిక్షణ కూడా కొరతగా ఉంది దీంతోపాటు ఆధునిక మార్కెట్లను వీరికి అందుబాటులోనికి తీసుకురావాల్సిఉంది. ప్రత్యేకమైన పాఠశాలలు ఏర్పాటు చేసి మత్స్యకారుల బాలబాలికలకు విద్య అందించవలసిన అవసరం ఉంది దీనితోపాటుగా భారతదేశంలోని అనేక రాష్ట్రాలు మత్స్యకారులను ఎస్టీలుగా గుర్తించి వారికి ప్రత్యేక ప్రణాళికలను అమలు చేస్తూ ఉన్నాయి. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎప్పటినుంచో మత్స్యకారులను ఎస్టీలుగా గుర్తించాలని ఆందోళనలు చేస్తున్నప్పటికీ వారి కల సుధూర స్వప్నంగానే ఆగిపోయింది సాంప్రదాయ మత్స్యకారులతో పాటుగా మత్స్య సమూహాలు కూడా ఈ వృత్తిని పాటిస్తూ ఉన్నాయి ముఖ్యంగా మైదాన ప్రాంతంలో మత్స్య సమూహాలు ఆక్వా కల్చర్ ఇతర మచ్చ అనుబంధ పరిశ్రమంలోనూ ఉపాధిని పొందుతున్నారు కూడా మెరుగుపరచవలసిన ఆవశ్యకత ప్రభుత్వాలపైన ఉంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మత్స్యకారుల కొరకు అమలు చేస్తున్న మత్స్యకార భరోసా, ఫిష్ ఆంధ్ర వంటి పథకాలను విస్తరించవలసిన అవసరం ఉంది మత్స్యకారులు వేట సమయంలో ప్రమాదవశాత్తు చనిపోయినట్లయితే మృతదేహం దొరికే వరకు వారికి సహకారం అందించడం లేదు ఇది ప్రధాన అవరోధంగా ఉంది దీన్ని తొలగించాలని ఎప్పటినుంచో కోరుతున్నప్పటికీ ప్రభుత్వాలు చొరవ చూపటం లేదని మత్స్యకారులు వాపోతున్నారు. హార్బర్ల నిర్మాణం తక్షణం పూర్తి చేయవలసిన ఆవశ్యకతను ప్రభుత్వాలు గుర్తించడం అవసరం ఉంది. ప్రపంచ జనాభా ఐక్యరాజ్యసమితి ఆశించిన విధంగా సుస్థిరాభివృద్ధిని సాధించాలంటే సముద్రాలు వాటి క్రింది జీవన విధానంను (బ్లూ ట్రాన్స్ఫర్మేషన్) పాటించవలసి ఉంది అప్పుడు మాత్రమే మానవుడికి ఆరోగ్యకరమైన ఆహారం అందుతుంది ఇది కేవలం మత్స్యకారుల సమస్యగా భావించకుండా మొత్తం సమాజం యొక్క జీవనస్థితిగా అర్థం చేసుకున్న నాడు ఈ ప్రపంచం సౌభాగ్యంతో వెలసిల్లుతుంది



**మోపిదేవి శివశంకరరావు**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**
**జాతీయ మత్స్యకారుల సంఘం**
**ఆంధ్ర ప్రదేశ్ విభాగం**

# నాకేంటి.. నీకేంటి..?

నీకు ఎంత సమయం కావాలి
నా దగ్గరున్న జీవితకాలం ఎంతో నాకూ తెలియదు
అందులో నీకెంత కావాలో చెప్పు
నేను తొలివేకువలో పక్షులతో మాట్లాడాలి
ఏ గట్టునో నడుస్తూ పిల్ల కాలవతో
పచ్చదనం గూర్చి వాకబు చేయాలి
లేలేత సూర్యునితో ఆడుకుంటూ
మధ్యాహ్నం ఎర్రని ఎండ గూర్చి చర్చించాలి
కళ్ళాపి చల్లి ముగ్గులు వేసి దీపం పెట్టి
ఇంటిల్లిపాదిని మేల్కొలిపి
అంట్లు కడిగి.. వండి వార్చి
క్యారేజలు కట్టి ఇల్లు సర్దే పనిలో
చాలా ఉదయాలు ఖర్చయిపోయాయి
నేనేమైనా చేసుకుంటాను
నువ్వు ప్రశ్నించకుండా
నీ అజమాయిషీ గుచ్చుకోకుండా
శోధించే నీ కళ్ళనుంచీ
స్వాతంత్ర్యం పొందిన నాదైన కాలం
నా జీవితంలో నాకోసం కొంత మిగుల్చుకుంటా
మధ్యాహ్నం మనసైన కవినోమారు పలకరించాలి
నాతో పచ్చీసు ఆడిన
ఆ పసిస్నేహాలతో ముచ్చటించాలి
అన్నం పప్పు కూర చారు వండి వార్చడాలతో
ఎన్నెన్నో మధ్యాహ్నాలు..
మట్టిగొట్టుకుని పోయాయి
ఈ అన్నం ముద్దగైంది కూరలో కారమెక్కువ
చారులో ఉప్పు తక్కువ
ఇవేవీ కాకుండా కొన్ని మద్యాహ్నాలు
నాకోసమే అట్టిపెట్టుకోవాలి
అబ్బా.. సాయంత్రం..!
టీ వగరు నీకు కాఫీ కలపడం రాదు.. కాదు
వెళ్లిపోతున్న సూర్యునికి ఒక విషయం విన్నవించాలి
ఇంటి ముఖం పట్టిన శ్రమ చేతుల్ని ముద్దాడాలి
కొన్ని ఇష్టమైన అక్షరాల వెంట పరిగెత్తాలి
కొన్ని సాయంసంధ్యలను స్వంతం చేసుకోవాలి
రాత్రి.. అంత చెడ్డదేమీ కాదు
ఒకటి మించి మరోటి అద్భుతమైనవి
ఎన్ని జాములుంటే ఏం చేయను?
ఏ ఒక్కటీ నాది కానప్పుడు
కొన్నింటి నైనా నా స్వాధీనం చేసుకుంటాను
వెన్నెలను సృష్టించుకోవడం తెలిసిన దాన్ని
వేగు చుక్కతో మాట్లాడగలదాన్ని
చీకటి పొడ సోకని రాత్రులను
చేసుకోగలను
నా సమయం నాక్కావాలి..
నాకే కావాలి




**దారల విజయ కుమారి**

సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు
editor. prajapalana@gmail.com
మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన
దినపత్రికలో ప్రచురించబడును

# ముఖ్యమంత్రి జగన్ కు ప్రజలతోనే పొత్తు: చీఫ్ విప్ ముదునూరి



నరసాపురం, నవంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) : ఎన్నికలలో ఇచ్చిన హామీలలో నూటికి 96శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. పట్టణంలోని వీవర్స్ కాలనీ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల వద్ద సోమవారం 25, 26, 27 వార్డులకు సంబంధించి జరిగిన వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ, ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ద్వారా పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించిందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం నూటికి 96శాతం సంక్షేమ పథకాలను ప్రజలకు అందించామని గత నాలుగు న్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమపథకాల ప్రగతిని ప్రజలు గుర్తించాలని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలలా కాకుండా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందే విధంగా వాలంటరీ వ్యవస్థను ఏర్పాటుచేసి ఇంటివద్దకే వచ్చి అందించడం జరుగుతుందన్నారు. పుట్టిన బిడ్డ నుండి పండుముసలి వరకు అన్ని బాధ్యతలను ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. అమ్మ ఒడి, చేయూత, డ్వాక్రా రుణాలు, వృత్తులవారీగా దళారులు, లంచాలు లేకుండా అర్హులైన వారందరికీ ప్రభుత్వ రుణాలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో నాలుగు ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, ఆక్వా యూనివర్సిటీ తీసుకువచ్చి ఎడ్యుకేషన్ హబ్బుగా తీర్చిదిద్దడం జరిగిందని ఆయన అన్నారు. నరసాపురం పట్టణంలో రూ:160 కోట్ల రూపాయలతో త్రాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేయనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజల తోనే పొత్తని ఈప్రభుత్వానికి ప్రజలే సైనికుల్లా నిలబడి ఆశీర్వదించాలని ముదునూరి ప్రసాదరాజు కోరారు. ముందుగా మూడు వార్డుల్లో గత నాలుగున్నర ఏళ్లలో రూ. 74.12 కోట్లతో జరిగిన సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రగతి బోర్డును ఆయన ప్రారంభించారు. అర్హులకు ఓటిఎస్ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ డాక్టర్ కె .వెంకటేశ్వరరావు కౌన్సిలర్లు యర్రా ఉమా శ్రీనివాస్, జిల్లెల్ల దిలీప్ ,గోరు రమాదేవి సత్తిబాబు, భూసారపు జయప్రకాష్, కేసరి గంగరాజు, తాడి సత్యనారాయణ, పాల్గొన్నారు.

# న్యాయానికి సంకెళ్లు వీడాయి.. అధర్మం బంధింపబడింది

**చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు కావడంతోహర్షం వ్యక్తం చేసిన జ్యోతుల నెహ్రూ జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద స్వీట్లు పంపిణీ, బాణాసంచా కాల్పులతో సంబరాలు జరుపుకున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు**



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు కావడంతో జగ్గంపేట సెంటర్లో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు స్వీట్లు పంచుకుని పెద్ద ఎత్తున బాణాసంచా కాల్పులతో సంబరాలు జరుపుకున్న టిడిపి శ్రేణులు ఈ సందర్భంగా మీడియా సమావేశంలో జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసులన్నీ నిరాధారమైనవని నిరూపణ అయిందని నాయకుడు దేశానికి రాష్ట్రానికి కావలసిన నేత చంద్రబాబును ఈ రాష్ట్ర ప్రభుత్వం, సిఐడి కలిసి అక్రమ కేసుల్లో నిర్బంధించడం జరిగిందని ఈరోజు న్యాయం గెలిచి అధర్మం బంధింపబడిందని దానికి నిదర్శనం సాక్షాత్తు న్యాయమూర్తి ఈ కేసులపై ఆధారాలు లేవని అనడం రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారని ఇదే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అవినీతి కేసులో 16 నెలల జైలు శిక్ష చేసి మధ్యంతర బెయిల్ తెచ్చుకున్నప్పుడు న్యాయమూర్తి కేసులపై వ్యాఖ్యానించకపోవడం వ్యత్యాసాన్ని గమనించండి అని అన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి తను ఒక ప్రభుత్వానికి సలహాదారుడుగా కాకుండా ఒక నియంతలా వ్యవహరిస్తున్నాడని చంద్రబాబుపై తప్పుడు ఆరోపణలు చేస్తూ మాట్లాడుతున్నాడని త్వరలోనే నీకు తగిన మూల్యం చెల్లిస్తామని జ్యోతుల నెహ్రూ హెచ్చరించారు. మొన్న దీపావళి రోజున నరకాసుర వద్ద జరిగిందని కానీ ఈరోజు రాష్ట్రానికి పట్టిన జగన్ ఆసుర దహనం ఈ రాష్ట్ర ప్రజలందరూ నిజమైన దీపావళి చేసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, కన్నబాబు, ఎస్ వి ప్రసాద్, పాలచర్ల సత్యనారాయణ, గద్దె మారుతీ, పిలా మహేష్, వైభోగుల కొండబాబు యాదవ్, దేగల సత్తిబాబు, కొండ్రోతు శ్రీను, నేదురి గణేష్ , తుమ్మల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

**ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి**



పోరుమామిళ్ల ప్రజా పాలన ప్రతినిధి:విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసమే ఎస్.ఎఫ్.ఐ నిరంతరం పోరాడుతుందని ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి అన్నారు. సోమవారం ఉదయం ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో పోరుమామిళ్ల పట్టణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో అనేక దఫాలుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రం లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి రోజుకొక జీఓ తీసుకువస్తు విద్యారంగాన్ని సర్వనాశనం చేస్తుందన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యావిధానాన్ని ఎక్కడ అమలు చేయకున్న రాష్ట్రంలో మాత్రం శరవేగంగా జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే జీఓ నెంబర్ 117 తీసుకొని వచ్చి గ్రామీణ ప్రాంతాలలో వుండే ప్రాథమిక పాఠశాలలో 3,4,5 చదివే విద్యార్థులను ఉన్నత పాఠశాలలో విలీనం చేస్తుందన్నారు. దీని ద్వారా ప్రాథమిక పాఠశాల విద్యా వ్యవస్థ నిర్వీర్యమై గ్రామీణ ప్రాంతాలలోని పేద విద్యార్థులు అందరూ విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. జీఓ నెంబర్ 77 తో పీజీ చదివే విద్యార్థులకు పూర్తిస్థాయిలో రీయింబర్స్ మెంట్ ఆపేసి విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తుందన్నారు. పెండింగులో ఉన్న జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు పూర్తిస్థాయిలో విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుకుంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కరించాలని ఇప్పటికే అనేక విధాలుగా ఆందోళనలు చేసినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించకుండా పోలీసులతో అక్రమ అరెస్ట్ లు చేయించి ఉద్యమాలను అనాచాలని చూసిందని వారు తెలిపారు. కార్యక్రమంలో %ాఖీ×% నాయకులు మండల సహాయ కార్యదర్శి వంశి, చారి, మండల నాయకులు అశోక్, బంగారు, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలను అభివృద్ధి చేసిన ఘనత వైయస్ జగన్‌కు దక్కుతుంది

## గత ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకున్నారు

## రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ పథకం అందుతుంది

## ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం నెలకొలిపి పేద పిల్లలకు ఇంగ్లీషులో బోధన అందిస్తున్నారు

## పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి నాగేశ్వరరావు




పల్నాడు జిల్లా .నరసరావుపేట. నవంబర్ 20 (ప్రజా పాలన ప్రతినిధి.): ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను వారి అభివృద్ధికి రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చేశారని అది ఒక్క వైయస్ జగన్ కే దక్కుతుందని అన్నారు గత ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకున్నారే తప్ప వారిని అభివృద్ధి పరచలేదని పల్నాడు జిల్లా ఇన్చార్జ్ మంత్రి నాగేశ్వరరావు అన్నారు. సామాజిక సాధికారిక బస్సుయాత్ర జయప్రదం చేయాలని అన్నారు. సోమవారం జరిగే బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మంత్రి ఆదిమల సురేష్ , కడప ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు డొక్కా వరప్రసాద్ కుంభ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయం సాధికారిక అని అన్నారు ఆంధ్రప్రదేశ్లో మార్పు తీసుకువచ్చాడని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అభివృద్ధి చేసి వారికి రాజకీయంగా 50% రిజర్వేషన్ ఇచ్చి ఉప ముఖ్యమంత్రి , మంత్రులుగాను, ఎమ్మెల్యేలుగాను చేశారని అన్నారు. రాష్ట్రంలో నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను నూతనంగా తీర్చిదిద్దారని అన్నారు ప్రతి గ్రామంలో లక్షల ఖర్చుపెట్టి ప్రభుత్వ పాఠశాలలను రూపు విద్యార్థిని అన్నారు అక్కడ చదువుతున్న ప్రతి పిల్లవాడు ఇంగ్లీష్ మీడియం లో చేరి ఇంగ్లీష్ చదువుతున్నారని అన్నారు బడుగు బలహీన వర్గాలు బాగుపడాలంటే జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేయాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం అన్నారని ఇప్పుడు ఉన్న సినిమా యాక్టర్ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థితో ఇంగ్లీషులో మాట్లాడగలరా అని అన్నారు 2019లో ప్రజల ఆలోచించి మంచి నిర్ణయం తీసుకొని జగన్ గెలిపించుకున్నారని అందువల్లనే రాష్ట్ర అభివృద్ధి చెందిందని అన్నారు 20 24 ఎన్నికలలో మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు

గత ప్రభుత్వంలో మైనార్టీలను అన్యాయం చేశాడని చంద్రబాబు మాటలను నమ్మి 2014లో చంద్రబాబు గెలిచి మైనార్టీలను మోసం చేశారని అన్నారు తరువాత వైయస్ జగన్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మైనార్టీలకు పెద్దపీట వేసి ఉప ముఖ్యమంత్రిగాను మంత్రిగాను ఎమ్మెల్సీ గాను అవకాశం కల్పించాలని అన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్ళకి తీయలేని విధంగా జగన్ ప్రభుత్వం 30 లక్షల మందికి పట్టాలు మంజూరు చేసి కోట్లతో ఇల్లు నిర్మాణం చేపట్టామని అన్నారు.








**కావలెను**

స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315












## ఆదిత్య విద్యార్థులచే రక్తదాన శిబిరం




గండేపల్లి ప్రజాపాలన ప్రతినిధి :గండేపల్లి మండలం లో గల ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఎన్. ఎస్. ఎస్. విభాగం వారి ఆధ్వర్యములో ఆదిత్య విద్యార్థుల చే కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రి నందు రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. కాకినాడకు చెందిన సంకురాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ సంకురాత్రి చంద్రశేఖర్ జన్మదినం సందర్భంగా ఈ శిబిరాన్ని నిర్వహించడము జరిగినట్లు కిరణ్ కంటి ఆసుపత్రి మేనేజర్ శ్రీ పి. సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. డోలా సంజయ్ మాట్లాడుతూ కళాశాలకు చెందిన 30 మంది విద్యార్థులు రక్తదానం చేయడం ఎంతో అభినందనీయమని, వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులందరూ రక్త దాతలు కావలెను అని తెలిపారు. కళాశాల డీన్ డా. అంగజాల రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ రక్తము అవసరమైన ఆదిత్య విద్యార్థులు పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలు కావడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమం కళాశాల ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ చిట్టూరి రాంప్రసాద్ మరియు కంటి ఆసుపత్రి సిబ్బంది ఎమ్. పాపారావు ఆధ్వర్యములో నిర్వహించడం జరిగింది.

## మత్స్యకారులకు నాయకర్ పరామర్శ



నరసాపురం, నవంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) : విశాఖపట్నం ఫిషింగ్ హార్బరులో జరిగిన అగ్ని ప్రమాద బాధితులను జనసేన పార్టీ మత్స్యకార విభాగ వికాస చైర్మన్, జనసేన పిఎసి సభ్యుడు, రాష్ట్ర తెదేపా-జనసేన సమన్వయ కమిటీ సభ్యుడు, నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ సోమవారం పరామర్శించారు. అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న బొమ్మిడి నాయకర్ హుటాహుటిన విశాఖపట్నంలోని ఘటన స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. దాదాపు 60 బోట్లకు ప్రమాదం జరిగిందని ఒక్కొక్క బోటు విలువ సుమారు 40 నుంచి 50 లక్షల వరకు ఉంటుందని దాదాపు 40 కోట్లకు పైగా ఆస్థి నష్టం జరిగిందని మత్స్యకారులు తమ జీవనోపాధిని కోల్పోయారని బాధితులు నాయకర్ కు వివరించారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ప్రమాద ఘటనపై తక్షణం విచారణ జరిపించాలని ప్రభుత్వం బాధితులను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులకు జనసేన పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఉపాధి కోల్పోయిన మత్స్యకారులందరికీ జనసేన పార్టీ తరపున భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం, నరసాపురం నియోజకవర్గాల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## యు.టి.ఫ్ జిల్లా కార్యదర్శిగా భూషణం మాస్టర్



గోకవరం ప్రజా పాలన నవంబర్ 20: కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామంలో 19వ తేదీన ద్వారకామయి ఫంక్షన్ హాల్ నందు యు.టి.ఎఫ్ తూర్పు గోదావరి జిల్లా కౌన్సిల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోకవరం మండలం నుండి సీనియర్ ఉపాధ్యాయుడు, రెండు పర్యాయములు గోకవరం మండల యు.టి.ఎఫ్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి ఉపాధ్యాయులకు విశిష్ట సేవలు అందించిన కొత్తపల్లి నాగభూషణంను యు.టి. ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ లో జిల్లా కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నవయుగ ఫ్రెండ్స్ సర్కిల్ కుటుంబ సభ్యులు ఏ.ఎం.జయ బాబు, పెనుగొండ నాగేశ్వరరావు, కే.దయానంద రాజు, కొల్లపు చిన్నారావు, గొల్ల.డేవిడ్ ప్రభాకర్, అల్లాడి వీర్రాజు, కే.ఆదియ్య పంచాయతీ బిల్ కలెక్టర్ అంబటి అబ్రహం, ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ సెక్రెటరీ నాగారపు నాగరాజు, ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తలారి సూర్య ప్రకాశరావు, ఈసీ మెంబర్ మెప్పెల్లి జయరాజు తదితరులు అభినందనలు తెలియజేశారు.

## లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం నందు బహి రంగ వేలం పాట: ఈవో జయప్రకాష్ బాబు

వేదాద్రి నవంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధిఎన్ .టి.ఆ ర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామంలో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వా మి వారి దేవస్థానం నందు 1 సంవత్సర కాలపరిమి తికి అనగా స్వాదీన పరిచిన రోజు నుండి (1) కాఫీ హోటల్ నడుపుకొను లైసెన్సుకు మొదటిసారిగా (2) తలనీలాలు ప్రోగుచేసుకొను లైసెన్సు (3) తులసీ-పూ లు అమ్ముకొను లైసెన్సు (4) కూల్ డ్రింక్స్-పటములు-బొమ్మలు అమ్ముకొను లైసెన్సు (5) కొబ్బరి కాయలు-కిరణా అమ్ముకొను లైసెన్సు లకు మొదటి హెచ్చు పా టదారులు పాట సొమ్ము మొత్తం చెల్లించని కారణం గా రెండవసారి ది.22-11-2023 బుధవారం దేవదా య శాఖ అధికారుల సమక్షములో టెండర్-కం-బహి రంగ వేలము పాటలు నిర్వహించబడునని సదరు దే వస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ సి. జయ ప్రకాష్ బాబు ఒక ప్రకటనలో తెలియజేసారు.

## బీసీల అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయండి

**నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు.**




పల్నాడు జిల్లా .నరసరావుపేట .నవంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట పట్టణంలో స్థానిక జమిందార్ ఫంక్షన్ ప్లాజాలో రేపు నిర్వహించే జిల్లా స్థాయి అఖిలపక్ష బీసీ రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు,టీడీపీ బీసీ సెల్ నేతలు పిలుపునిచ్చారు.స్థానిక టీడీపీ కార్యాలయంలో సమావేశంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ వైసీపీ పాలనలో వెనుకబడిన వర్గాలకు జరుగుతున్న అన్యాయం పై రేపు ఉదయం 10 గంటలకు జమిందార్ ఫంక్షన్ ప్లాజాలో టీడీపీ,జనసేన, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ,తదితర పార్టీలు,ప్రజా సంఘాల నాయకులతో పాటు పల్నాడు జిల్లాలోని 7 నియోజకవర్గాల్లోని బీసీ నాయకులు హాజరుకావాలని కోరారు.నాలుగున్నరేళ్లలో వైసీపీ ప్రభుత్వం సాగించిన అరాచక పాలన,బీసీల పై జరిగిన దాడులు,అన్యాయాలు,తప్పుడు కేసులు,హత్యలు,బీసీ రిజర్వేషన్ తగ్గించడం,బీసీ కార్పొరేషన్ నిధుల రద్దు తదితర అంశాల పై చర్చిస్తామన్నారు.సీఎం జగన్ మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేయడానికి సిద్ధమవుతున్నారని ఆరోపించారు.ఎన్నికల ముందు సచివాలయ సిబ్బంది,వాలంటీర్ల ద్వారా కులగణన చేయించడం అనుమానాలకు తావుతీస్తుందన్నారు.వచ్చే ఎన్నికల్లో వైసీపీని గద్దెదించేందుకు బీసీలు ఏకంకావాలని కోరారు.

## సామాజిక సాధికార యాత్ర విజయవంతం చేయండి: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట నవంబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి మం డలంలోని తక్కెళ్ళపాడు, అనుమంచిపల్లి గ్రామాల నందు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులతో రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను సన్నాహక సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడు తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టా త్మకంగా చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర ను నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి వేలాది గా తరలిరావాలని పిలుపునిచ్చారు.వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు పెద్ద పీట వేసినట్లు వెల్లడించారు.ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్‌రెడ్డి గారు అమలు చేసిన సంక్షేమ పథకాలతో జనాభాలో 60 శాతానికిపైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కుటుంబాలకు లబ్ధి చేకూరినట్లు వివ రించారు. అదేవిధంగా జగనన్న సంక్షేమ పాలనలో ప్ర తి గ్రామానికి 15 కోట్లకు పైగా అభివృద్ధి సంక్షేమ కా ర్యక్రమాలు జరిగాయని అదే చంద్రబాబు పాలన లో గ్రామానికి కోటి రూపాయల కూడా కేటాయించిన దుస్థి తి ఉండేదని అన్నారు.ఈ కార్యక్రమంలో వైఎ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకు లు, కార్యకర్తల అభిమానులు పాల్గొన్నారు.

## నేడు జరగనున్న తెలుగుదేశం పార్టీ బీసీ రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయండి



పల్నాడు జిల్లా. నరసరావుపేట నవంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి.): నేడు జరగనున్న తెలుగుదేశం పార్టీ బీసీ రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని నరసరావుపేట తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు బీసీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు .నరసరావుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ ఒడియా రాజుల ముఖ్య నాయకుల సమావేశం జరిగినది ఈ సమావేశంలో పట్టణంలో ఉన్నటువంటి ఏడు ఏడు వార్డులలో ఉన్న వడ్డెర ముఖ్య నాయకుల మరియు రొంపిచర్లమండల నాయకులుహాజరై మంగళవారం తెలుగుదేశం పార్టీ ఆదేశాల కొరకు జమిందార్ ఫంక్షన్ హాల్ నందు బీసీల రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశానికి కన్వీనర్ గా నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ని నియమించడం జరిగినది. నరసరావుపేట పట్టణం మరియు నరసరావుపేట రూరల్ మండలం రొంపిచర్ల రూరల్ మండలం నుండి మన వడియ రాజులు అత్యధికంగా పాల్గొని బీసీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తీర్మానించడం జరిగినది. ఈ సమావేశానికి వల్లేపు నాగేశ్వరావు , హెచ్ఆర్డి నెంబర్ రాష్ట్ర పార్టీ) , తిరుమల కొండ నరసింహారావు ( బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కోటప్పకొండ దేవస్థానం పాలక మండలి సభ్యులు మాజీ) వేముల పాండు ( పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు) / మంజుల ఆంజనేయులు ( బీసీ సెల్ రొంపిచర్ల మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ సంతగుడిపాడు) వేముల శ్రీనివాసరావు ( బిసి సెల్ పట్టణ ఉపాధ్యక్షులు) చల్లా పెద్ద వెంకటేశ్వర్లు ( పట్టణ బీసీ సెల్ కార్యదర్శి) బత్తుల శంకర్రావు గారు( మాజీ కౌన్సిలర్) తిరుమల కొండ గురవయ్య ( 25వ వార్డు ప్రెసిడెంట్) ఓర్చు హనుమయ్య ( 26వ వార్డు ప్రెసిడెంట్) బత్తుల సుబ్రమణ్యం ( 19 వ వార్డు ప్రెసిడెంట్) దేవల్ల అంకమ్మరావు గారు( మాజీ డీలర్) దేవళ్ళ అనిల్ 25 వ వార్డు మరియు తదితర వడ్డెర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు జై వడ్డెర జై జై వడ్డెర జై వడ్డెర జై తెలుగుదేశం జై చంద్రబాబు.

## అగ్నిప్రమాద బాధితులకు గంటా సహాయం



భీమవరం, నవంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలోని 1వ వార్డు మెంటేవారితోటలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమై నిరాశ్రయులైన 7 కుటుంబాల వారికి తెలుగుదేశంపార్టీ కృష్ణ బలిజ బీసీ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యుడు గంటా త్రిమూర్తులు 30 వేల రూపాయలు విలువచేసే వంట సామాగ్రి, వంట సరుకులను సహాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్ధసారథి మాట్లాడుతూ ఈనెల13 వ తేదీన ప్రమాద వశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమై కట్టు బట్టలతో మిగిలిన నిరుపేద కుటుంబాల వారికి గంటా త్రిమూర్తులు వంట సామాగ్రిని, నిత్యవసర సరుకులను సహాయం చేయడం అభినందనీయమని అన్నారు. టిడిపి డ్వాక్రా అంగన్వాడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ మాట్లాడుతూ ఎటువంటి విపత్తులు సంభవించినా బాధితులకు నేనున్నానంటూ ఆర్థిక సహాయాన్ని, వైద్య సహాయాన్ని అందిస్తున్న గంటా త్రిమూర్తులు సేవలు అభినందనీయమని అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైన కుటుంబాల వారికి వంట సామాగ్రి, ఇతర వంట సరుకులు సహాయం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. టిడిపి నాయకులు మైలబత్తుల ఐజాక్ బాబు, మద్దుల రాము మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటున్న గంటా త్రిమూర్తులు ఎన్నో సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉన్నారని అన్నారు. ఈకార్యక్రమంలో 1వ వార్డు మాజీ కౌన్సిలర్ పంతం వెంకటసతీష్, చల్లబోయిన గోవింద్, లంకి చిన్ని, యలమంచిలి శ్రీనివాస్, కాపా అమర్ బాబు, విన్నకోట వినాయక్, పాల రామకృష్ణ, వజ్జిపర్తి గురుమూర్తి, మరపట్ల శ్యాంబాబు, అంగర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జల జీవన్ మిషన్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు



వేర్లపాడు నవంబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి మం డల పరిధిలోని అల్లూరు గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే మొండితో ఒక జగన్మోహన్రావు జలజీవన్ పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి ఇంటికి సుక్షితమైన తాగునీటిని అందజే యడమే లక్ష్యంగా జల జీవన్ మిషన్ పనులు ఏ పల్లె లోనూ ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకూడదనే ల క్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారునియో జకవ ర్గంలో జలజీవన్ మిషన్ ద్వారా పైపులైన్లు ఏర్పాటు పనులు వేగవంతంగా సాగుతున్నాయి.. త్వరలోనే నియోజకవర్గంలో ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి ఏర్పాటు చేస్తామన్నారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## వై.ఎస్ పాలెంలో న్యాయ విజ్ఞాన సదస్సు



నరసాపురం, నవంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) : అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా ఆదివారం నరసాపురం మండలం యర్రంశెట్టివారి పాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో నరసాపురం బార్ అసోసియేషన్ లీగల్ సర్వీస్ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో సివిల్ సీనియర్ జడ్జి వై. శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని పలు చట్టాలు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు సివిల్ సీనియర్ జడ్జి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు చల్లా దానయ్య నాయుడు, గ్రామ సర్పంచ్ యర్రంశెట్టి నాగ ముత్యమాంబ, ప్రధానోపాధ్యాయులు కె .శ్రీనివాసులు, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ యర్రంశెట్టి త్రినాథ వెంకట నరసింహారావు (బాబులు), విద్యా కమిటీ చైర్మన్ పులపర్తి నాగేశ్వరరావు, పలువురు సీనియర్ న్యాయవాదులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కి బెయిల్ రావడం ఒక శుభ పరిణామం: డాక్టర్ కడియాల



పల్నాడు జిల్లా నరసరావుపేట .నవంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి. )పల్నాడు జిల్లా నరసరావుపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం కడియాల హాస్పిటల్ ప్రాంగణంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి బెయిల్ రావడంతో టీడీపీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడియాల వెంకటేశ్వరరావు, , డాక్టర్ లలిత్ సాగర్ ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చి,మిఠాయిలు పంచుకొని టీడీపీ శ్రేణులు తమ ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కడియాల మాట్లాడుతూ ఏ ఒక్క ఆధారం లేకపోయినా సరే వైసీపీ నేతల ఒత్తిడితో చంద్రబాబుపై కావాలని ప్రభుత్వ అధికారులు తప్పుడు కేసులు పెట్టి యాబై రోజులకు పైగా జైలులో ఉంచారని అన్నారు..చంద్రబాబు 14 ఏళ్ళు అధికారంలో ఉన్నా సరే ఎప్పుడూ తన రాజకీయ జీవితంలో ఏ ఒక్క చిన్న తప్పు కూడా చేయని వ్యక్తి ఒక్క చంద్రబాబు మాత్రమే అని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యం అని టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు,పేద ప్రజలకు న్యాయం చేయడానికి మళ్ళీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పట్టణ అధ్యక్షుడు కడియాల రమేష్,నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు నరసింహారావు, గురవయ్య,శంకర్, రామకృష్ణ, మంజుల ఆంజనేయులు మరియు తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుద్దాల బాబురావు 74 పుట్టినరోజు వేడుక



గండేపల్లి ప్రజా పాలన ప్రతినిధి.కాకినాడ జిల్లా గండేపల్లి ప్రజా పాలన ప్రతినిధి. కాకినాడ జిల్లా గండేపల్లి మండలం జెడ్.రాగంపేట గ్రామంలో బుద్దాల బాబురావు - పుట్టినరోజు వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామస్తులు మరియు గ్రామ పెద్దలు అలాగే సేఫ్ షాప్ సభ్యులు కేక్ కట్ చేయించారు. ఈయన సేఫ్ షాప్ కంపెనీలో టీం లీడర్ గా పనిచేస్తున్నారు.ఈ పుట్టినరోజు కార్యక్రమానికి గండేపల్లి మండలం ఎంపీటీసీ రేఖ నూకరాజు ముఖ్య అతిథిగా మరియు సేఫ్ షాప్ సభ్యులు, వుండవెల్లి ప్రసాద్ , దేవరపల్లి రాజు, పొన్నగంటి నాని,పలివెల శ్రీను, గాలింకి గోపి, గాలింకి ప్రవీణ్ విచ్చేసి ఉన్నారు.

## జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ గుంతల ఆంధ్రప్రదేశ్ గా మారింది..

**రోడ్లపై ప్రయాణం అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటమే... రాజపూడి మన్యవారిపాలెం కృష్ణాపురం గ్రామాలకు రోడ్డు వర్క్ క్యాన్సిల్ చేసిన ఘనత ఈ ఎమ్మెల్యే కే చెందుతుంది**



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి : జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ గుంతలప్రదేశ్ గా మారిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు.తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ ఆద్వర్యంలో జ్యోతుల నెహ్రూ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి సోరంపాలెం బాలు జనసేన, టిడిపి నాయకులకు తో కలిసి జగ్గంపేట మండలం మన్యం వారి పాలెం నుండి రాజపూడి గ్రామం వరకు నాలుగు కిలోమీటర్ల పాదయాత్ర చేసిఅధ్వానంగా ఉన్న రోడ్లు పరిస్థితిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ వైసీపీ పాలనలో దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి చేసింది లేదని అన్నారు. గత ప్రభుత్వంలో నేను శాసనసభ్యుడిగా ఉ ండగా రాజపూడి నుండి మన్యం వారి పాలెం, కృష్ణాపురం వరకు కోటి 30 లక్షల రూపాయలతో రోడ్డు పూర్తి చేయడానికి నిధులు కేటాయిస్తే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎమ్మెల్యే అసమర్థ్యంతో ఈ రోడ్డు వర్క్ ఆర్డర్ రద్దుచేసి నాలుగు సంవత్సరాల ఎనిమిది నెలల కాలంలో ఒక తట్ట మట్టి కూడా వేసి గుంతలు పూచలేదని ఎమ్మెల్యే గెలిచిన వెంటనే శుభాకాంక్షలు తెలియజేస్తూ నియోజకవర్గం లోని 20 లింక్ రోడ్లను పూర్తి చేయాలని చెప్పడం జరిగిందని అన్నారు. ఈ రాష్ట్రంలో రోడ్లకు గుంతలు, గోతులు పూర్తి చేసి ఎన్నికలకు వెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, పైడిపాల సూరిబాబు, రేఖ బుల్లి రాజు, ఉప్పలపాటి బుల్లె బ్బులు, పాఠం శెట్టి మురళీకృష్ణ, బొల్లం రెడ్డి రామకృష్ణ, కంచుమర్తి రాఘవ, దాపర్తి సీతారామయ్య, పొట్రూ కృష్ణ, సర్వసిద్ధి లక్ష్మణరావు, సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ, వెలిశెట్టి శ్రీను, పొట్రూ రాముడు, నంగన నారాయణరావు, మీసాల సత్తిబాబు, ఎం.వి పాలెం బుజ్జి, బత్తుల వెంకన్న, ఇంజరపు దుర్గాప్రసాద్, గనిశెట్టి సన్యాసిరావు, ముమ్మన దుర్గ, నంగన శ్రీను, జన సైనికులుమిరియాల దేవిడ్పల్లెల ప్రసాద్,కొట్టేటి లోకేష్,బూరికట్ల కాటుస్వామి,చెల్లా స్వామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి 98వ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ నవంబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలోని అనాసాగరంలో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భజన మండలి ప్రారం భోత్సవ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు డాక్ట ర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొని సత్యసాయి బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సత్యసాయిబాబా 98 వ జయంతి ఉత్సవాలలో పాల్గొనడం సంతోషం గా ఉందని.. ప్రజలను భక్తి వైపు మరలించడంతో పా టు. సేవా భావాన్ని పెంపొందించే విధంగా శ్రీ సత్య సా యి సేవా సమితి కార్యక్రమాలు నిర్వహించటం అభి నందనీయమని తెలిపారు. శ్రీ సత్య సాయి సేవా స మితి కార్యక్రమాల్లో పాల్గొనడం అంటే తనకు ఎంతో ఆసక్తి అని.రాజకీయం, పదవులు, అధికారం శాశ్వ తం కాదని.. బాబా బోధనలైన శాంతి, సేవా, ప్రేమ ని జమైన మానసిక ప్రశాంతతను చేకూరుస్తాయని చె ప్పారు. నందిగామలో ఆధ్యాత్మిక భావన పెంపొందిం చే విధంగా శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాలు స్ఫూర్తిగా నిలుస్తా యన్నారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రీ సత్యసాయి సేవా సంస్థ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి: ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట నవంబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం, బస్టాండ్ గ్రేడ్ -1 గ్రంథాలయం నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్య క్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వవిప్, శా సనసభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉ దయభాను మాట్లాడుతూ గ్రంథాల యాల్లో చదువుకుని ఎంతో మంది ఉ న్నత స్థాయికి ఎదిగారన్నారు.విజ్ఞాన సముపార్జనకు కేంద్రాలైన గ్రం థాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకో వాలని సూచించారు.ఈ నెల 14 నుంచి 20 వరకు గ్రంథాలయం నందు సాహితీ, వ్యాసరచన, చిత్రలేఖ న, మ్యూజికల్ చైర్స్, ముగ్గుక పోటీలు, పుస్తక ప్రదర్శ న తదితర కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయమన్నారుఅనంతరం గ్రంథాలయం వారు నిర్వ హించిన కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థిని వి ద్యార్థులకు మెమొంటోలు అందజేశారు.ఈ కార్యక్ర మంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## చదువొక్కటే మనిషిని ఉన్నతంగా తీర్చిదిద్దుతుంది: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: విద్యలేని వాడు వింత పశువు అని, చదువొక్కటే మనిషిని ఉన్నతంగా తీర్చిదిద్ది,మంచి వ్యక్తిత్వ నిర్మాణానికి దోహదం చేస్తుంది అని ప్రముఖ విద్యావేత్త ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు జగ్గంపేట శాఖా గ్రంథాలయంలో 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ వేడుకలు ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వ్యక్తి నిర్మాణం నుండే దేశ నిర్మాణం జరుగుతుందని, ఆ వ్యక్తి నిర్మాణం పుస్తక పఠనం వలన సాధ్యపడుతుంది అన్నారు.సమాజంలో ఉన్న వివక్షలు రూపుమాయాలి అంటే కష్టపడి మరియు చదువును ఇష్టపడి చదువుకొని ఉన్నత స్థితికి చేరుకుంటే సమాజంలో ఉన్న కుల,మత,లింగ,వర్ణ వివక్షలు లేకుండా గౌరవం దక్కుతుందన్నారు.ఈరోజుకు మరో ప్రాముఖ్యత ఉందని బాలల హక్కుల దినోత్సవం అని, ప్రతి ఒక్క బాలుడుకి తన హక్కులు పొందే హక్కు ఉందని, ఆ హక్కులు ఉపయోగించుకొని ఉన్నతంగా ఎదగాలన్నారు. విద్యా హక్కు ద్వారా 14 సంవత్సరాల లోపు పిల్లలు అందరూ చదువుకోవాలని, అలా చదువు కోవాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వాలు అన్ని రకాల సదుపాయాలు కల్పించడంతో పాటు అమ్మఒడి పథకం ద్వారా తల్లి ఖాతాలకు డబ్బులు వేసి, బాల కార్మిక వ్యవస్థను రూపుమాపిందన్నారు. ప్రతి ఒక్కరు ప్రాథమిక హక్కులు, బాల బాలికల హక్కులు తెలుసుకొని మన హక్కులు మనం పొంది ఎదుటి వారి హక్కులు హరించకుండా జీవించాలి అన్నారు. మరో ముఖ్య అతిథి ఉపసర్పంచ్ బండారు రాజా మాట్లాడుతూ పిల్లలు పెద్దలు చెప్పిన మాటలు వినాలని, మా అనుభవాలు మీకు తెలియజేస్తున్నామని వాటిని విని మీరు ఆచరించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు వివిధ విభాగాలలో నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ ఉదయ భాస్కర్,బచ్చల సుధీర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు తోలేటి సూర్యనారాయణ,చంద్రమౌళి వెంకట శాస్త్రి,నీలపల్లి అప్పారావు,పచ్చిపులుసు వీరబాబు,దత్తి శ్రీనివాసు, కట్టు రాజు,పలువురు ఉపాధ్యాయులు,గ్రంథాలయ సభ్యులు,పాఠకులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలను నెరవేర్చడానికి అన్నా క్యాంటీన్

### టిడిపి జనసేన సంకీర్ణ ప్రభుత్వంలో మళ్లీ అన్నా క్యాంటీలు తెరిపిస్తాం

### జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: ఎన్టీఆర్ ఆశయాలను నెరవేర్చడంలో భాగంగాపేదవాడి ఆకలి తీర్చడానికి అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని రేపు రాబోయే టిడిపి జనసేన సంకీర్ణ ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్ మళ్ళీ తెరిపిస్తామని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. స్థానిక కాకినాడ రోడ్ లోగల ఎన్టీఆర్ స్మారకమందిరం కాంస్య విగ్రహం వద్ద ప్రతి సోమవారం సుదూర ప్రాంతాల నుంచి సంతకు వచ్చే పేదవారికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈ సోమవారం రాజపూడి గ్రామానికి చెందిన కీర్తిశేషులు బురపు ప్రసాద్ కుమారుడు బురపు సంజయ్ ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన భోజనాలను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నదానం పంపిణీ చేశారు. ఎన్టీఆర్ ఆశయం ప్రతి పేదవాడు కడుపునిండా అన్నం తినాలని దాన్ని నిజం చేస్తూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ రద్దు చేసిన ఈ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించేందుకు జగ్గంపేటలో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహ వద్ద ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు, కిర్లంపూడి మండల టిడిపి యువనేత జంపన రవి వర్మ, గల్లా శ్రీను, రాష్ట్ర ముస్లిం మైనార్టీ కార్యదర్శి ఎం డి కాజా, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి తుమ్మల కిషోర్, శెట్టి బలిజి నాయకులు వానశెట్టి శ్రీను, టౌన్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ప్రేమ స్వరూప్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## వై ఏపీ నీడ్స్ జగన్... కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: గుర్రంపాలెం సచివాలయం లో ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి : నంది సెంటర్లో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు.శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు మాట్లాడుతూజనం కోసం రాష్ట్రం కోసం అనునిత్యం పరితపించే నిజమైన నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అందుకే మరోసారి ఈ రాష్ట్రానికి సీఎంగా జగన్మోహన్ రెడ్డి ఉండాలని అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో అంటున్నారని శాసనసభ్యులు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. అలాగేనాలుగున్నర ఏళ్ళ పరిపాలన చాలా బాగా జరిగింది అన్నారు. లినిరంతరం పేదల కోసం పరితపించే మానవతా మూర్తి జగనన్న అని అటువంటి నాయకుడు 10 కాలాలపాటు సీఎంగా ఉంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో నెంబర్ వన్ స్టేట్ గా అభివృద్ధి చెందుతుందన్నారు స్వాతంత్రం వచ్చిన ఏడున్నర దశాబ్దాల కాలంలో ఎందరో పాలకులు వచ్చారు వెళ్లారు ఏ ఒక్కరు రాష్ట్ర అభివృద్ధికి గానీ ప్రజా సంక్షేమానికి గాని ఇంతగా పట్టించుకోలేదని అన్నారు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే రాష్ట్రానికి జగనన్న కావాలన్నారు జగనన్న పాలన అంతా పారదర్శకమేనని నోటి లెక్కలు కాగితపు లెక్కలు కాదని సచివాలయం వద్ద లబ్ధిదారుల జాబితా ఏర్పాటు చేస్తున్నాం అని ఎవరైనా ఎప్పుడైనా వచ్చి లబ్ధిదారుల జాబితా ఆబోర్డు పరిశీలించుకోవచ్చునని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు.మళ్లీ సీఎంగా జగనన్నే రావాలని అలా వస్తే పేదలకు అర్హులకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు మేలు జరిగితేనే ఓటు వేయండి అని సీఎం జగన్ చెబుతున్నారని దీనిని బట్టి రాష్ట్రంలో ప్రజలకు ఎంత మేలు జరిగిందో తెలుసుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు, నాయకులు, లబ్ధిదారులు,వార్డునెంబర్స్, కార్యకర్తలు, గృహసారదులు, కన్వీనర్లు,సచివాలయం స్టాఫ్, వాలంటీర్లుపాల్గొన్నారు.

## డిస్టిక్ విజిలెన్స్ మెనటరింగ్ వకమిటీ సభ్యులకు గౌరవ వేతనం కల్పించాలి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 20 (ప్రజా పాలన ప్రతినిధి.): డిస్టిక్ విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యులకు గౌరవ వేతనం అందించాలని కమిటీ నెంబర్ సుబ్బు మాదిగ తెలిపారు సోమవారం నరసరావుపేట %నూ%1కన్వెన్షన్ హాల్ లో రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ముఖ్యంగా పల్నాడు జిల్లా లో యస్సి ఎస్టీ ల సమస్యల పరిష్కారం కోసం తిరుగుత మా దళిత గిరిజన వర్గాలను చైతన్య పరిచే భాగంలో మా డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యులకు కనీస గౌరవ వేతనం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ సభ్యులు గౌరవ విజయసాయి రెడ్డి ని కోరడమైనది .మీ అభ్యర్థనను కచ్చితంగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వైస్ జగన్ మోహన్ రెడ్డి ద్రుష్టి కి తీసుకెళ్లి మీకు పరిష్కార మార్గం చూపుతానను చెప్పడం జరిగిందని కోట సుబ్బు మాదిగవటేపు మరియాదాస్ బొల్లా సుధ పలువురు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన MEF నాయకులు



పోరుమామిళ్ల ప్రజా పాలన ప్రతినిధి: కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం మార్కాపురం గ్రామం నందు జరిగిన బద్వేల్ నియోజకవర్గ MEF అధ్యక్షులు శ్రీ లిసగిలి ప్రసాదరావు, స్కూల్ అసిస్టెంట్ గారి చిన్న కుమారుడు లిప్రణయ్ కుమార్లి - లిమానసలి ల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో MEF జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ గొల్లపల్లి భాస్కరరావు, గౌరవ సలహాదారులు శ్రీ సగిలి జాకోబ్, జిల్లా అధ్యక్షులు పిచ్చికె బాబు, ఉపాధ్యక్షులు శ్రీ కమలాపురం ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సల్లగాళ్ళ వెంకటరమణ, అడిషనల్ జనరల్ సెక్రెటరీ ఈరి బాలజోజి, ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయ రాణి మాదిగ, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ ప్రకాష్ రావు, ఎస్. బాల సుందరం మరియు జాతి గౌరవ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో గ్రంధాలయాలు ముఖ్య భూమిక పోషిస్తాయి

**యోగివేమన విశ్వవిద్యాలయం కౌన్సిలింగ్ నెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు**



బద్వేల్ ప్రజాపాలన ప్రతినిధి : స్థానిక కార్యాలయంలో నిర్వహించిన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా నిర్వహించిన సమావేశంలో యోగి వేమన విశ్వవిద్యాలయం కౌన్సిలింగ్ నెంబర్ కొండపల్లి సుబ్బారావు మాట్లాడుతూ గ్రంథాలయాలు సమాజంలో భూమిక పోషిస్తున్నాయి సమావేశానికి అధ్యక్షులుగా బీసీ నాయకులు బద్వేల్ గురుమూర్తి నిర్వహించారు ఈ సమావేశంలో విద్యార్థుల ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ మీనాక్షి రెడ్డిం అధ్యక్షుడు గానుగపెంట హనుమంతరావు 34వ వార్డు కౌన్సిలర్ పూనిపర్తి ఉమా రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఉపాధ్యాయులు షేక్ మహబూబ్ బాషా శ్రీ కన్యక పరమేశ్వరి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి రిటైర్డ్ ఉ ద్యోగస్తులు దామోదర్ రాజు ఆవాస్ కమిటీ అధ్యక్షులు సత్తార్ బీసీ సంఘం స్పోక్ పర్సన్ శ్రీమతి కృష్ణవేణి బద్వేల్ గ్రంథాలయం లైబ్రేరియన్ లక్ష్మీదేవి రిటైర్డ్ ఉద్యోగస్తులు కత్తి బ్రహ్మయ్య విచ్చేసి అనంతరం వారు మాట్లాడుతూ 1995 నుంచి బద్వేల్ పట్టణంలో గ్రంథాలయాన్ని ప్రారంభించామని తెలిపారు గ్రంథాలయం దేవాలయం తో సమానం అని తెలిపారుసమాజంలో జరుగుతున్న ప్రతి ఒక్క విషయాన్ని కూడా గ్రంథాలయంలో తెలుసుకోవచ్చు అని తెలిపారు పిల్లలనుండి పెద్దల వరకు కూడా ప్రతి ఒక్కరికి కూడా ఉపయోగపడే ఇది గంధాలయం అని వివరించారు రేపటి భవిష్యత్తుకు ఉందేమో అని పేర్కొన్నారు ,విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు

## బీసీవై అధినేత రామచంద్ర యాదవ్ కు ఘన స్వాగతం



బద్వేల్ ప్రజాపాలన ప్రతినిధి : భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ సోమవారం పులివెందులకు వెళుతు మార్గమధ్యంలో బద్వేల్ కు విచ్చేసిన సందర్భంగా పార్టీ రాష్ట్ర సమన్వయ సారథి, బద్వేల్ నియోజకవర్గ నేత పి.డేవిడ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రజానీకంలో చైతన్యం నింపుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రామచంద్ర యాదవ్ కు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని మొదటిసారి బద్వేలుకు విచ్చేయడం శుభపరిణామమని డేవిడ్ పేర్కొన్నారు. ఆయన రాకతో బీసీవై నియోజకవర్గ కార్యకర్తల్లో నూతన చైతన్యం ధైర్యం నెలకొల్పారన్నారు. రాబోవు రోజుల్లో రాష్ట్రంలో బీసీవై పార్టీ విప్లవం రాబోతుందని ప్రజల కష్టాలు తీరే రోజులు దగ్గరలోనే ఉన్నాయని రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని అందుకు ప్రతి ఒక్కరు భారత చైతన్య యువజన పార్టీని బలోపేతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం బీసీవై పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడుకి హైకోర్టులో మధ్యంతర బెయిల్ రావడం చాలా హర్షణీయం

చీరాల భరత్ రెడ్డి వీరులపాడు నవంబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి తె లుగుదేశం పార్టీ అధినాయకుడు మాజీ ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడుకి మధ్యంతర బెయి లు హైకోర్టు మంజూరు చేయడంపై తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చీదిరాల భరత్ రెడ్డి హర్షం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి తెదేపా నాయకుడు చంద్రబాబు నా యుడు మీద అక్రమ కేసులతో ఇబ్బంది పెట్టాలని ఆ లోచనతో ఈ విధంగా అనేక అక్రమ కేసులు బనాయి స్తూ తెలుగుదేశం పార్టీ నాయకుల కార్యకర్తల మనో భావాలను దెబ్బతీసి అధికారంలోకి రావాలని ఈ అక్ర మ కేసుల పెడుతున్నారన్నారురాష్ట్రంలో ఎప్పుడు ఎ న్నికలు జరిగినా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని దించి చంద్రబాబు నాయుడుకి అధికారాన్ని కట్టబెట్టడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు




# మరో క్రేజీ ప్రాజెక్ట్ లో సీనియర్ హీరోయిన్






హీరోయిన్ గా తెరంగేట్రం చేసి రెండు దశాబ్దాలు దాటినా కూడా హాట్ బ్యూటీ త్రిష ఆఫర్ల విషయంలో యంగ్ స్టార్ హీరోయిన్స్ తో పోటీ పడుతోంది అనడంలో సందేహం లేదు. హీరోయిన్ గా తెరంగేట్రం చేసి రెండు దశాబ్దాలు దాటినా కూడా హాట్ బ్యూటీ త్రిష ఆఫర్ల విషయంలో యంగ్ స్టార్ హీరోయిన్స్ తో పోటీ పడుతోంది అనడంలో సందేహం లేదు. ఈ మధ్య కాలంలో వరుసగా లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేయడంతో పాటు, కొన్ని క్రేజీ ప్రాజెక్ట్ ల్లో కూడా నటించే అవకాశాన్ని ఈ అమ్మడు దక్కించుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది. మణిరత్నం డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన పొన్నియన్ సెల్వన్ లో నటించడం ద్వారా మరోసారి పాన్ ఇండియా రేంజ్ లో త్రిష పేరు మారుమ్రోగింది అనడంలో సందేహం లేదు. ఆ సినిమా తో మరింత జోష్ తో, దూకుడుతో త్రిష దూసుకు పోతుంది. తాజాగా మరో క్రేజీ ప్రాజెక్ట్ లో త్రిష కు ఛాన్స్ లభించింది అని తమిళ మీడియా సర్కిల్స్ లో ప్రచారం జరుగుతోంది. 3 వారాలు అనుకుంటే 5 వారాలు పట్టింది ప్రస్తుతం యూనివర్సిల్ స్టార్ కమల్ హాసన్ మరియు లెజెండ్రీ దర్శకుడు మణిరత్నం కాంబోలో మూవీ కి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. అతి త్వరలో సినిమా షూటింగ్ ను ప్రారంభించి వచ్చే ఏడాది లో విడుదల చేయాలని భావిస్తున్నారు. ఈ సినిమా లో ఇద్దరు హీరోయిన్స్ కనిపించబోతున్నారు అంటూ సమాచారం అందుతోంది. ఆ ఇద్దరు హీరోయిన్స్ లో త్రిష కూడా ఒకరు అంటూ తమిళ మీడియా కోడై కూస్తోంది. పరిస్థితులను బట్టి చూస్తూ ఉంటే కమల్ మరియు మణిరత్నం క్రేజీ ప్రాజెక్ట్ ను త్రిష దాదాపుగా దక్కించుకున్నట్లే అనిపిస్తోంది. కచ్చితంగా ఈ ప్రాజెక్ట్ ఆమెకి మరింతగా బూస్ట్ ఇస్తుంది అనడంలో సందేహం లేదు. ఈ సినిమా గురించి, త్రిష హీరోయిన్ గా నటించబోతోంది అనే విషయం గురించి క్లారిటీ రావాల్సి ఉంది

# లియో' ఓటీటీ అరంగేట్రానికి రంగం సిద్ధం




దళపతి విజయ్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'లియో'. పక్కా యాక్షన్ ఎంటర్టైనర్ గా వచ్చిన ఈ చిత్రం ఓటీటీ రిలీజ్ పై లేటెస్ట్ అప్ డేట్ వినిపిస్తోంది. ఈ లియో చిత్రం చివరకు నెట్ ఫ్లిక్స్ లో ఓటీటీ అరంగేట్రం చేయడానికి సిద్ధంగా ఉంది. నెట్ ఫ్లిక్స్ తన ప్లాట్ ఫారమ్ లో ఈ నెల నవంబర్ 24వ తేదీ నుంచి అన్ని ప్రధాన భారతీయ భాషల్లో ఈ సినిమాని అందుబాటులో తీసుకురాబోతున్నట్లు అధికారికంగా ప్రకటించింది.ఐతే, ఓవర్సీస్‌లో మాత్రం నవంబర్ 28వ తేదీ నుంచి ప్రదర్శించబడుతుందట. మరి ఈ గ్యాప్ వెనుక ఉన్న కారణం మాత్రం ఇంకా తెలియదు. ఈ 'లయో' చిత్రం భారీ యాక్షన్ అండ్ ఎమోషనల్ డ్రామాగా బాక్సాఫీస్ దగ్గర భారీ కలెక్షన్స్ ను రాబట్టింది. అందుకు ప్రధాన కారణం ఈ చిత్రంలో విజయ్ నటన, యాక్షన్ సీన్స్ మరియు క్లైమాక్స్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. మరి, ఓటీటీ ప్రేక్షకులను ఏ స్థాయిలో ఆకట్టుకుంటుందో చూడాలి. ఇక ఈ సినిమాలో గౌతమ్ వాసుదేవ్ మీనన్, సంజయ్ దత్, అర్జున్ సర్జా, మన్సూర్ అలీ ఖాన్ ముఖ్యమైన పాత్రల్లో నటించారు.

# 3 వారాలు అనుకుంటే 5 వారాలు పట్టింది




తమిళ్ సూపర్ స్టార్ విజయ్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందిన క్రేజీ మూవీ లియో సినిమా అక్టోబర్ 19న దసరా సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. తమిళ్ సూపర్ స్టార్ విజయ్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందిన క్రేజీ మూవీ లియో సినిమా అక్టోబర్ 19న దసరా సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. తమిళేతర భాషల్లో ఈ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందని అంతా భావించినా కూడా నిరాశే మిగిలింది. లోకేష్ కనగరాజ్ సినిమా అయినా కూడా తమిళనాడు బయట పెద్దగా ప్రభావం చూపించడం లో విఫలం అయింది. అయినా కూడా సొంత భాష లో ఈ సినిమా వసూళ్ల ప్రభంజనం సృష్టించిందని బాక్సాఫీస్ వర్గాల టాక్. అయితే రికార్డుల మోత మ్రోగిస్తుందని భావిస్తే నిరాశే మిగిలింది. వెయ్యి కోట్ల సినిమా అనుకుంటే అంత లేదని తేలిపోయింది. మరో క్రేజీ ప్రాజెక్ట్ లో సీనియర్ హీరోయిన్ సినిమాకు ఎలాగూ యావరేజ్ టాక్ వచ్చింది కనుక సినిమాను ఓటీటీ స్ట్రీమింగ్ చేయడానికి నాలుగు అయిదు వారాలు ఆగాల్సిన అవసరం ఏముంది.. మూడు వారాలు పూర్తి అయిన వెంటనే ఓటీటీ స్ట్రీమింగ్ చేయబోతున్నారు అని చాలా మంది సోషల్ మీడియా ద్వారా లియో సినిమా గురించి ఇష్టానుసారంగా మాట్లాడుకుంటూ వచ్చారు అదుగో లియో స్ట్రీమింగ్, ఇదుగో లియో స్ట్రీమింగ్ అంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంకు ఫుల్ స్టాప్ పడబోతుంది. మూడు వారాల్లోనే స్ట్రీమింగ్ అవ్వనుందని అనుకుంటూ ఉంటే ఏకంగా అయిదు వారాలకు ఓటీటీ స్ట్రీమింగ్ కి లియో రెడీ అయింది. నవంబర్ 24న ఈ సినిమా ను స్ట్రీమింగ్ చేయబోతున్నారు. తమిళ్ తో పాటు ఇతర అన్ని భాషల్లో కూడా ఇండియాలో నవంబర్ 24న స్ట్రీమింగ్ అవ్వబోతుంది. ఇక ప్రపంచ దేశాల్లో మాత్రం నవంబర్ 28 నుంచి స్ట్రీమింగ్ అవ్వనుందట. ప్రముఖ ఓటీటీ నెట్ ఫ్లిక్స్ వారు ఈ సినిమాను స్ట్రీమింగ్ చేయబోతున్నారు. తమిళేతర ప్రేక్షకులు థియేట్రికల్ స్క్రీనింగ్ మిస్ అవ్వడంతో ఇప్పుడు ఓటీటీ స్ట్రీమింగ్ కి ఆసక్తి చూపిస్తున్నారని తెలుస్తోంది.

# బాలయ్య సరసన ఆ ఇద్దరు హీరోయిన్లు ఫిక్స్ ?



నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బాబీ కాంబినేషన్‌లో ఓ సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఆల్ రెడీ ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం షూటింగ్ లో ఉంది. ఐతే, ఈ సినిమాలో నటించే హీరోయిన్ల పై తాజాగా ఓ రూమర్ వినిపిస్తోంది. కథ ప్రకారం సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉన్నారట. ఇప్పటికే ఒక హీరోయిన్ గా త్రిష ను ఫైనల్ చేశారని టాక్. ఇక మరో హీరోయిన్ని ఫైనల్ చేయాల్సి ఉంది. ఈ హీరోయిన్ పాత్రకు కథలో ఎక్కువ ప్రాముఖ్యత ఉంటుందని తెలుస్తోంది. ఈ పాత్రలో మీనాక్షి చౌదరిని తీసుకున్నారని ఇప్పటికే వార్తలు కూడా వినిపించాయి. కానీ ఇంకా అధికారిక ప్రకటన అయితే రాలేదు.ఏది ఏమైనా బాలయ్య బాబు మీనాక్షి చౌదరి త్రిష కాంబినేషన్ అంటే అదిరిపోతుంది. ఇక ఈ సినిమాలోని యాక్షన్ విజువల్స్ వండర్ ఫుల్ గా ఉంటాయట. ముఖ్యంగా బాలయ్య గెటప్ అండ్ సెటప్ చాలా థ్రిల్లింగ్ గా ఉంటుందట. అన్నట్టు ఈ సినిమా బాలయ్య టైపు ఫక్తు యాక్షన్ డ్రామా కాదు అని.. ఇదొక ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్ తో సాగే ఎమోషనల్ డ్రామా అని ఇప్పటికే వార్తలు వచ్చాయి. కాగా ఈ సినిమాలో పాలిటిక్స్ నేపథ్యంలో కూడా ఓ ఫ్లాష్ బ్యాక్ ఉంటుందట. అన్నట్టు ఈ సినిమాలో కూడా బాలయ్య డ్యూయల్ రోల్ లో కనిపించబోతున్నాడు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ప్రొడ్యూసర్ నాగవంశీ నిర్మిస్తున్నారు.

# రామ్ చరణ్ నెక్ట్స్ స్టార్ట్ అయ్యేది అప్పుడే?




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం లో తెరకెక్కుతున్న పొలిటికల్ యాక్షన్ ఎంటర్టైనర్ గేమ్ చేంజర్ పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా రిలీజ్ పై అందరిలో ఆసక్తి నెలకొంది. అదే విధంగా ఉప్పెన చిత్రం తో సూపర్ హిట్ కొట్టిన డైరెక్టర్ బుచ్చిబాబు తో రామ్ చరణ్ తన నెక్ట్స మూవీ ను ఫిక్స్ చేసుకున్న సంగతి అందరికీ తెలిసిందే.అయితే రామ్ చరణ్ మరియు బుచ్చిబాబు ల సినిమా త్వరలో స్టార్ట్ కానున్నట్లు తెలుస్తోంది. గేమ్ చేంజర్ మూవీ షూటింగ్ జనవరి నెలలో లేదా, ఫిబ్రవరి మొదటి వారంలోగా పూర్తి అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ చిత్రం షూటింగ్ పూర్తి అయిన తరువాత రామ్ చరణ్ మరియు బుచ్చిబాబు ల సినిమా షురూ కానుంది. ప్రస్తుతం ఈ సినిమాకి సంబందించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. సినిమాకి సంబందించిన నటీనటులు, సాంకేతిక నిపుణుల కి సంబందించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

# పుష్ప 2 మరో జాతీయ అవార్డు కోసం జాతర!



అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న పుష్ప 2 సినిమా కోసం తెలుగు ప్రేక్షకులు మాత్రమే కాకుండా పాన్ ఇండియా స్థాయి సినీ ప్రేమికులు అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న పుష్ప 2 సినిమా కోసం తెలుగు ప్రేక్షకులు మాత్రమే కాకుండా పాన్ ఇండియా స్థాయి సినీ ప్రేమికులు అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పుష్ప సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు ఏకంగా జాతీయ అవార్డును సొంతం చేసుకుని రికార్డులు సృష్టించింది. ఆ స్థాయి విజయాన్ని సొంతం చేసుకున్న సినిమా యొక్క సీక్వెల్ అంటే కచ్చితంగా అదే స్థాయిలో అంచనాలు, ఆసక్తి ఉండటం కామన్ విషయం. కనుక పుష్ప 2 సినిమా పై కూడా అదే స్థాయిలో అంచనాలు ఉన్నాయి. ఆ స్థాయిలో సినిమాను చేయాలి అంటే కచ్చితంగా యూనిట్ సభ్యులపై చాలా ఒత్తిడి ఉంటుంది. ఒత్తిడిని తట్టుకుంటూ అంతకు మించి ఉండేలా పుష్ప 2 ను రూపొందిస్తున్నారట. మరో క్రేజీ ప్రాజెక్ట్ లో సీనియర్ హీరోయిన్ ఇక అల్లు అర్జున్ విషయానికి వస్తే పుష్ప సినిమాలో నటనకి గాను జాతీయ అవార్డు సొంతం చేసుకున్న నేపథ్యం లో సీక్వెల్ లో అంతకు మించిన నటన ప్రతిభ కనబర్చేందుకు ప్రయత్నిస్తున్నాడు, కష్టపడుతున్నాడు అంటూ యూనిట్ సభ్యులు చెబుతున్నారు. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతున్న షూటింగ్ లో బన్నీ పడుతున్న కష్టం గురించి సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ జరుగుతోంది. జాతర సన్నివేశం కు సంబంధించిన విజువల్స్ అద్భుతంగా ఉంటాయని మేకర్స్ మొదటి నుంచి చెబుతున్నారు. అన్నట్లుగానే జాతర షూటింగ్ జరుగుతోంది. ఇక బన్నీ యాక్షన్ సన్నివేశాలతో పాటు డాన్స్ తో కూడా ఆశ్చర్యపరిచే విధంగా నటిస్తున్నాడు అంటూ యూనిట్ సభ్యులు చెబుతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్ కోసం బన్నీ మేకప్ కే దాదాపు గా రెండు గంటల సమయం పడుతుందట. పోతురాజు గెటప్ తో సాధారణంగా నటించడమే గొప్ప విషయం. అలాంటిది ఏకంగా డాన్స్ తో పాటు యాక్షన్ సన్నివేశాలు కూడా ఉంటాయట. మొత్తానికి మరో జాతీయ అవార్డు కోసం బన్నీ తీవ్రంగా కష్టపడుతున్నాడు అంటూ ఫ్యాన్స్ మరియు సన్నిహితులు అంటున్నారు

# సముద్ర తీరంలో అరియానా స్టన్నింగ్ గ్లామర్ డోస్



అంతకు ముందు వరకు కొన్ని చిన్న చిన్న యూట్యూబ్ ఛానెల్స్ లలో ఇంటర్వ్యూలతో కెరీర్ కొనసాగిస్తూ వచ్చింది. అయితే ఎప్పుడైతే రామ్ గోపాల్ వర్మ ఆమెతో ఇంటర్వ్యూ చేశాడో అప్పటినుంచి మరో రేంజ్ కు వెళ్ళిపోయింది. ఈ ఆ తర్వాత సోషల్ మీడియాలో కూడా మెల్లగా గుర్తింపు పొందింది. ఇక తర్వాత చిన్న చిన్న సినిమాలలో కూడా అవకాశాలు అందుకునే ప్రయత్నం చేసిన ఈ బ్యూటీ ఎక్కువగా మాత్రం సోషల్ మీడియా ద్వారానే తన ఉనికిని చాటుకుంటుంది. మరో క్రేజీ ప్రాజెక్ట్ లో సీనియర్ హీరోయిన్ ఎక్కువగా గ్లామర్ నీ హైలైట్ చేస్తూ ఫాలోవర్స్ సంఖ్యను కూడా పెంచుకుంటుంది. ఇక రీసెంట్గా సముద్ర తీరం వద్ద దిగిన కొన్ని ఫోటోలు కూడా సోషల్ మీడియాలో షేర్ చేసుకుంది. ఇక గ్లామర్ డోస్ క్లిక్ కావడంతో అవి కాస్త నిమిషాలలొనే వైరల్ అయ్యాయి. అమ్మడు గతంలో కూడా ఇంతకంటే ఘాటైన ఫోటోలు పోస్ట్ చేసింది. కానీ ఈ ఫోటోలలో మాత్రం చాలా అందంగా ఉంది అంటూ ఫాలోవర్స్ పాజిటివ్ రియాక్ట్ అవుతున్నారు. సింపుల్ గా టాప్ లెగ్గిన్ లో కనిపించిన అమ్మడు తన వయ్యారాలతో కుర్రాళ్ళ చూపులు ఒక్కసారి తన వైపుకు తిప్పేసుకుంది. ఈ సముద్రం తనలో ఎన్నో భావాలను కలిగిస్తుంది అని అలాగే చాలా ఆనందాన్ని కలిగిస్తుంది అంటే ఆమె ఒక క్యాప్షన్ కూడా ఇచ్చింది. ఇక అరియనా ఎక్కువగా యూట్యూబ్ ఛానల్ ద్వారా ఇప్పుడు మంచి క్రేజ్ అందుకునే ప్రయత్నం చేస్తోంది. అలాగే బుల్లితెర రియాలిటీ షోలలో కూడా మెరిసే ప్రయత్నం చేస్తుంది. ఆ మధ్య డాన్స్ షోలలో కూడా ఆకట్టుకున్న అరియనా సినిమాలలో కూడా మంచి అవకాశాలు వస్తే చేయాలని అనుకుంది. మరి ఆమె కు తగ్గట్టుగా ఏమైనా అవకాశాలు వస్తాయో లేదో చూడాలి.


SNEHA MACS

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB

(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 23 YEARS CELEBRATIONS

BENEFITS

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి 11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

*షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604

ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES “D.NO : 3-88, “C/O CHANDRA THEATER,“ GOSALA VILLAGE, “MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151.“MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.